సీ॥ సమయోచితముగఁబర్జన్యుండువర్షించెఫలియించెముక్కారుపంటపొల
వర్ణాశ్రమాచారవర్తనల్దప్పక చరియింపుచుండిరిసకలజనులు · (తి
ఫలపుష్పకోరకపల్లవాన్వితములై యలరుచునుండె నుద్యానతరువు
లభివృద్ధిగానుండెనాలమందలబాలు ప్రజలుసౌభాగ్యసంపన్నులైరి
యీతిబాధలుమానెధాత్రీతలమున। దేవగృహములుమిక్కిలితేజరిల్లె
ధర్మపద్ధతివెలయభద్రాయువెలమి। నవనిపాలింపుచున్నట్టియవసరమున.

వ॥ ఇవ్విధమునబహువత్సరంబులు ప్రజాపరిపాలనంబొనరించియు నంతరమున నిజనందనునకుంబట్టముగట్టి సకలమహీరాజ్యభార ధురంధరుం గావించి కీర్తిమాలినిసమేతంబుగా వానప్రస్థాశ్రమవిధానంబునకుజనిపర మేశ్వరునుద్దేశించి మహాఘోరతపంబాచరించి దేహంబులువిసర్జించిదివ్య మానారూఢులైసిద్ధగంధర్వవిద్యాధరాదులుజయజయశబ్దంబులంబ్రశంసిం పశివలోకమునకుంజని సాయుజ్యమునొందిరని చెప్పిసూతుండమ్మహామునీం ద్రులకిట్లనియె.

శా॥ సౌఖ్యారోగ్యజయప్రదంబగువినాశంబై నభద్రాయుషో
పాఖ్యానంబుపఠించుమానవులు సౌభాగ్యంబుమీఱంజగ
త్ప్రఖ్యాతంబుగపుత్రపౌత్రధన దీర్ఘాయుర్యశోవంతులై
ముఖ్యంబైనపదంబుఁజెందెదరు సమ్మోదానుభావంబునన్. అనిచెప్పి.

క॥ లంబోదరగుహజనకచి। దంబరమయనీలకంఠ హరిణాంకధరా
యంబుజనాభక్తదంబకు। భాంబాపురవాసదురితహరణోల్లాసా.

భుజంగప్రయాతము ప్రియభూషితార్ధాంగ భీమప్రతాపా
జయశ్రీసమాయుక్త సత్యస్వరూపా
వియద్వాహినీసక్త వేణీకలాపా
దయార్ద్రీకృపాపాంగ త్రైలోక్యదీపా.

పృథ్వి॥ గిరీంద్రవరచాపీకృత వినోదజాతోత్సుకా
విరించిముఖదేవతా వినుతపాదపంకేరుహా
చరాచరజగత్పతేశ మనగర్వనిర్వాపణా
పరాత్పరమహేశ్వరా ప్రమథనాథగంగాధరా.

## గద్యము.

ఇది శ్రీమద్రామభద్ర కరుణాకటాక్షవీక్షణ సమాలబ్ధ గీర్వాణాంధ్రభాషాకవిత్వ కళాధురంధర మారిజనవిధేయ బడగలనాటికన్నడ వంశపయః పారావార రాకా సుధాకర అశ్వలాయన సూత్ర భారద్వాజసగోత్ర శ్రీధరమల్లె అయ్యనార్య తనయ మారిజనవిధేయ వేంకట రామనామధేయ ప్రణీతంబయిన బ్రహ్మోత్తర ఖండంబను మహాపురాణమునందు మందరోపాఖ్యానమును వజ్రబాహుచరిత్రమును భద్రాయువు నుత్పత్తియు వజ్రబాహుండు నిజపుత్రకళత్రంబుల దేశము వెడలనడుచుటయు మహారణ్యగమనమును వైశ్యనగర ప్రవేశమును నందు విషవ్రణబాధితుండై విగతజీవుండైన బాలకుని ఋషభుండును శివయోగీంద్రుండువచ్చి క్రమ్మఱ సంజీవితుం జేయుటయు బునరాగతుండై ఋషభుండు సన్మార్గం బుపదేశించి శైవధర్మంబు మొదలుగా ద్వాదశనాగసహస్రబలంబును దివ్యంబులయిన ఖడ్గశంఖంబులొసంగుటయు మాగధులతోడి యుద్ధంబును బరాజితుండయిన నిజ జనకు బంధ మోక్షణుంగావించి హేమరథు మరలబద్ధునిం జేయుటయు భద్రాయువివాహంబునుమగధపతి బంధవిమోచనంబును దద్రాజ్యాభిషేకమును వన విహారమును కృత్రిమదంపతీకథనమును బరమేశ్వరుండు ప్రసన్నుండగుడయు ననుకథలంగల చతుర్థాశ్వాసము.

సంపూర్ణము.



శ్రీహయగ్రీవాయనమః.

## బ్రహ్మోత్తరఖండము - పంచమాశ్వాసము.

శ్రీలక్ష్మీరమణార్చిత। బాలేందువతంసభక్త పంకజహంసా
నీలగ్రీవాంబాపుర। హేలావనవాస పార్థివేశగిరీశా.

వ॥ దేవాయవధరింపు మశేష పురాణకథాకథన దక్షుండయినసూతుండమ్మహామునుల నవలోకించి వెండియునిట్లనియె.

### విభూతిమహత్వమున వామదేవోపాఖ్యానము.

ఉ॥ ఓమునులార యారుపభ యోగిమహత్వము వింటిరింకను
ద్రామతపోబలాఢ్యుడు సదాశివతుల్యుఁడు వామదేవుడా
శ్రీమహితప్రభావుని చరిత్రముభస్మమహత్వసంపదన్
బ్రేమదలిర్పదెల్పెద నభీప్సితరీతివినుండుమీరికన్.

మ॥ కలడత్యుగ్రమహాతపోధనుడు నిష్కాముండునిర్ద్వంద్వుడుం
గలుషారణ్యదవానలుండు నిరహంకారుండుధీరుండుని
ర్మలచిత్తుండనపేక్షితాలయ కళత్రాపత్యుడయినట్టియు
జ్జ్వలతేజోనిధివామదేవుడను విప్రశ్రేష్ఠుడుర్వీస్థలిన్.

చ॥ మఱియునతండుశాంతరస మగ్నుడుభస్మవిలేపితాంగుడు
న్స్ఫురుచినవల్కలాంబరుడు శుద్ధపిశంగజటాకలాపుడుం
బరశివతత్వవేదియును భైక్షపరిగ్రహజీవనుండునై
ధరజరియింపుచుండ జగదాదరణోత్సుక మానసంబునన్.

వ॥ ఇట్లుభూతలంబెల్ల గలయంగ్రుమ్మరుచుండియొక్కనాడు.

క॥ అంచితగతినమ్మునిశివ। పంచాక్షరజపవిశుద్ధ భావుండగుచుం
గ్రౌంచారణ్యపథంబున। సంచారముజేయుచున్న సమయమునందున్

### వామదేవభక్షణాశక్తిచే బ్రహ్మరాక్షసుండుచనుదెంచుట.

గీ॥ అద్భుతాకారుడధికక్షుధాతురుండు। రూక్షకేశుండునతిఘోరవీక్షణుండు। వాయుజవమ్మునజనుదెంచె వామదేవ। భక్షణాపేక్షనొకబ్రహ్మరాక్షసుండు.

క॥ అత్తఱినయ్యోగీంద్రుడు వ్యాత్తాననుదీర్ఘకాయు నత్యుగ్రమదో
న్మత్తునిరక్కసుగనుగొని। చిత్తంబునభయలవంబు జెందకయుండెన్.

గీ॥ అట్లునిర్భయుండై యున్న యమ్మహాత్ము। మ్రింగుదునటంచు వేవేగమీది
కురికి। బాహువులుసాచిబిగబట్టెబాపబుద్ధి। నాక్షణంబుననాబ్రహ్మరా
క్షసుండు.

సీ॥ పరగుచింతామణిస్పర్శంబుచేలోహ మతిశుద్ధకాంచనంబై నపగిది
మానససరసీనిమగ్నమైకాకంబు మానుగారాయంచయైనరీతి
నమృతపానముజేసినట్టిమానుష్యుండు చెలగిదేవత్వంబుజెందినట్లు
లలితజంబూనదీజలమంటిమృత్తిక మానితసావర్ణమైనకరణి
నమ్మహాత్మునిదివ్యదేహమ్ముసోకి। నంతమాత్రననరక్కసుండక్కజముగ
దురితబంధంబులన్నియుదొలగద్రోచి। నిర్మలజ్ఞానహృదయుడై నిలిచె
నపుడు.

వామదేవ మహామునియొక్క దేహస్పర్శనముచే
బ్రహ్మరక్షస్సు తనరాక్షసభావమువదలిపూర్వ
జన్మజ్ఞానముచే స్తుతియించుట.

ఉ॥ తాపసగాత్రలగ్నభసి తాంకితనైజ శరీరతాస్థితిం
బాపపురక్కసుండుజడ భావమువీడిభ వాంతరస్మృతి
ప్రాపణశేముషీబల విరాజితుడై మునినాథుభాసుర
శ్రీపదపద్మముల్దనదు శీర్షముసోకగ మ్రొక్కియిట్లనెన్,

శా॥ సర్వప్రాణిభయంకరాకృతినజ స్రక్షుత్పిపాసార్తుడ
న్గర్వాంధుండనుబ్రహ్మరాక్షసుడ దుర్గారణ్యసంచారుడన్
దుర్వ్యాపాఘువినిందితాంగుడమహా దుష్కర్మశీలుండనో
యుర్వీదేవకులావతంసనను ధన్యుంజేసిరక్షింపవే.

క॥ కరుణింపుమునినాయక। కరుణింపుమహానుభావగాంభీర్యనిధీ
దురితాబ్ధినిమగ్నుని నను। దరియింపగజేయువలయు దథ్యముగాగన్.

వ॥ మహాత్మా భవదీయసందర్శనంబునం జేసి మదీయచిత్తముపరి
పూర్ణప్రబోధాయుతంబై యున్నది యదినన్నుద్ధరింపవలయునని ప్రార్థిం
పుచున్న యాబ్రహ్మరాక్షసునకు వామదేవ మహామునీంద్రుండిట్లనియె.

క॥ నీ వెవ్వడవు ఘోరాకృతి। నీవనమునసంచరింప నేటికిదెలియ
న్నీవృత్తాంతంబంతయు। భావించినవిస్తరముగబల్కుమటన్నన్,

సీ॥ ఆబ్రహ్మరాక్షసుండని యెనమ్మునితోడబొలుపొందవినుమేనుపు
నను। బంచవింశతియైనభవమునయావసరాష్ట్రి మేలుచునుండు

జుండనై దుర్యశయఁ దేచ్ఛావిహారుండునై గారుణ్యహీనుండఁ గలుషరతుండ దుర్జయుండును వాఁడు దుష్పార్దివుండను దుర్మధాంధుండను దుర్గుణుండ నగుచు నూతనసతుల నిత్యంబు దెచ్చి ప్రతిదినంబు నొక్కొక్క వనితాసౌఖ్య మనుభవింపుచు నంతఃగృహంబునందు । వారి నరికట్టియుండు మధీనవర్య.

మ॥ ద్విజరాజన్యపుళిందహూణసతుల న్విట్శూద్రకన్యాళి
న్వ్రజ శాభీరక వారకాంతల సహస్రంబుల్వడి న్దెచ్చి భా
వజకేళిం జరియింతు రేలు భగలున్వాంఛాసమాయుక్తత
నిజచిత్తంబును దృప్తిబొందదెపుడు న్నిక్కంబు విప్రోత్తమా.

క॥ ఈరీతి నివర్తింపఁగ । దారుణ కామానలాభి తప్తుండనగుటన్
ఘోరములగు రోగములు శ । రీరము శోషింపఁ దొణఁగె దృఢమాత్యంబై.

ఉ॥ అంతట శత్రుపీడితుఁడ నైయనపత్యుఁడ నైదురామయా
క్రాంతుఁడ నై విముక్తబలగర్వుఁడ నై నిజబంధుమిత్రసా
మంత విసర్జితుండనయి మత్కృతకర్మఫలానుభూతికా
లాంతము బొంది ఘోరనిరయంబును జెందితిఁ బుణ్యహీనతన్,

క॥ మునివర దుష్కృతకలుషం । బున జేసి మదీయపూర్వపురుషుల స్వర్గం
బున నుండి వచ్చి నరకం । బున వడియించిరి సమస్తపుణ్యచ్యుతులై.

వ॥ వెండియు యమకింకరులు నన్నుం గొనిపోయి రేతఃకుండీ నరకంబునఁ బడఁద్రోచిన నందుఁ బది వేలసంవత్సరంబులు రేతఃపానంబు గావింపుచు గింకరబాధితుండనై యుండి యనంతరంబున బాపావశేషంబున గ్రమ్మ అనిర్జనంబైన వనంబున బిశాచత్వంబు నొంది నిరంతరంబు క్షుత్తృష్ణాసమాకులుండనై దివ్యవర్షశతంబు లుండి యనంతరంబ ద్వితీయభవనంబున సకలప్రాణిభయంకరంబైన వ్యాఘ్రంబనై జనియించితి మఱియు గ్రమంబున దృతీయభవంబున ఘోరంబైన యజగరంబును జతుర్థభవంబున వృకంబును బంచమభవంబున విడ్వరాహంబును షష్ఠభవంబున గృకలాసంబును సప్తమంబున సారమేయంబును నష్టమజన్మంబున సృగాలంబును నవమజన్మంబున మృగంబును నేకాదశంబున గర్కటకంబును ద్వాదశంబున శశకంబును త్రయోదశంబున నకులంబును జతుర్దశమున వాయసంబును బంచదశజన్మంబున భల్లూకంబును షోడశజన్మంబున వనకుక్కుటంబును సప్తదశజన్మంబున గార్దభమును అష్టాదశజన్మంబున మార్జాలమును నేకోనవింశతిభవంబున మత్స్యంబును ద్వావింశతిభవంబున మూషకమును త్ర

ద్వావింశతి భవమున గజమున్ నులూకమును జతుర్వింశతి భవమునగ జమును బంచవింశతి జన్మమున నివ్వనమున బ్రహ్మరాక్షసుండనై జన్మించి క్షుధార్తుండనై యుండి మిమ్ముం గాంచి భక్షణాసక్తతం బరతెంచి భవదీయ దేహస్పర్శనమాత్రంబున సంప్రాప్తపూర్వ జన్మజ్ఞానుండనై నిర్మల హృదయుండనైతి నటుగావున భవత్ప్రభావంబు దెలియం బలుకవలయు శరణాగతుండగు నన్నుద్ధరింపుమని వినయవినమితశిరస్కుండై ప్రార్థింపుచున్న యాబ్రహ్మరాక్షసునకు యోగీంద్రుండిట్లనియె.

వామదేవుండు బ్రహ్మరాక్షసునకు భస్మప్రభావంబు దెలుపుట.

క॥ భసిత త్రిపుండ్రరేఖా। లసితాచ్ఛమదీయ గాత్రలగ్నాంగుండవై
యసురత్వభావదూరుడ। వనమానజ్ఞానివైతి వద్భుతరీతిన్.

క॥ విస్మయములోదవరోగా। పస్మారచయంబులణవు పావనకరమా
భస్మముదానిప్రభావం। భాస్కరహరునకునుదక్కనలవిరాదు తెలియన్.

సీ॥ వినుపూర్వమునను ద్రావిడదేశవాసుండు వసుధామరుండుభవాద్యుఁడుండు
గలఁడొక్కరుండు సత్కర్మపరిత్యాగి చౌర్యవర్తనుడనాచారపరుడు
శూద్రాంగనామణి సురతకేళిఁజరింపనారాత్రినొకశూద్రుఁడరుగుదెంచి
యాయుధప్రహతిచే నావిప్రునధియించియూరికి వెలుపల బారవైచె
నంతనవ్విప్రశవముపైనచటనొక్క, సారమేయంబువచ్చి భస్మానులిప్త
పాదముల ద్రొక్కి చలియించెపలలరక్త, ఖాదనాపేక్షమదికి నాహ్లాదమొదవ॥

ఉ॥ ఆసమయంబునందు నరకాలయమందు వసించియున్నయా
భూసురుబట్టి శ్రమ్మఁడను బుష్పకమెక్కఁగ జేసిబల్మిచే
నాసమవర్తికింకరుల నందఱమోదిమహేశుదూతలు
ల్లాసముతోడబోవగని లజ్జితుడై రవిసూనుడిట్లనున్.

మ॥ కులవిభ్రష్టుడసత్యవాదిజడుఁడుం ఘోరుండు మూఢుండుచం
చలచిత్తుండఘవివేకహీనుడు దురాచారుండునయినట్టియా
ఖలునిందివ్యవిమానమధ్యగతునిం గావించుటవ్వారంబెని
ర్మలకైవల్యపదంబు జేర్చుదు రెదుర్మార్గుండు పీడారయన్.

వ॥ అనిపలికిన శమనునింగాంచి యాశంకరకింకరులిట్లనిరి.

చ॥ కనుగొనుమీద్విజన్మునకు కాయమునందులలాటవక్షము
ల్వనుపటగక్ష దేశములు భస్మవిలిప్తములయ్యెగావున
న్మనసిజవైరిశాసనమునం గొనిపోయెద మొక్షకాంతవీ

మనమున సంశయింపకుము మాన్యులుగా త్రిపుండ్రధారణుల్.

గీ॥ అనుచు దెలియ బలికి యా శంభుదూతలు । శమను వీడుకొనుచు సకలజనులు
చూచుచుండ భూమిసురు జేర్చి రప్పుడు । ప్రాకటంబు పుణ్యలోకమునకు.

వ॥ అట్లుగాన సమస్తపాపక్షయంబును మహేశ్వర విభూషణంబు ననయిన భస్మంబు నిరంతరంబు నాచేత ధరియింపం బడుచుండుననిన విని యా బ్రహ్మరాక్షసుండు క్రమ్మఱ భస్మప్రభావశ్రవణ కుతూహలుండై యమ్మునీంద్రున కిట్లనియె.

క॥ మునినాథ భవద్దర్శన । మున ధన్యుడ నగుచు నఘవిముక్తుడ నయితిఁ
దనరుచు జన్మాంతరకృత । ఘనతర సుకృతప్రభావ కారణ మహిమన్.

మ॥ అలఘు ప్రాభవ పూర్వజన్మమున నస్యారాముగా ప్పీలస
త్సలిలక్షేత్రమొసంగితేఁ యవన భూపాలుండనయి యొక్క ని
శ్చలచిత్తుండగు బ్రాహ్మణోత్తమునకుం సంప్రీతితో గావునం
గలుషవ్రాతము లెల్ల వీడెను భవత్కారుణ్యలేశంబునన్.

క॥ ఇరువది యేనగు భవమున । నురుతర తేజుఁడగు నొక్క యోగీంద్రునకున్
దురితంబుల బాయుదువని । తరణిసుతుండానతిచ్చె దథ్యము గాగన్.

గీ॥ అట్లు గావున నిర్జనంబైన వనము । నందు మద్వత్సంగతి ఘటించె నద్భుతముగ
నింక భస్మంబు ధరియించి యేని దురిత । కర్మముల బాయువాడ నిక్కము మహాత్మ

సీ॥ ఈభస్మధారణం బేరీతి నొనరింతు నెయ్యది తన్మంత్ర మెద్ది ఫలము
నెయ్యది దేశంబు నెయ్యది కాలంబు నెయ్యది విధి దీని నెఱుగ బలుక
గాదగు మీవంటి ఘనులు మహాత్ములు పుణ్యవంతులు సర్వభూతహితులు
సదమలచిత్తులు సతతంబు కల్పవృక్షముకై వడి పరోపకారపరులు
గాన దుర్జన్మ సహిత విజ్ఞానహీను । భావనిబిడాంధకారకూపప్రవిష్టు
నుగ్రకాయుని బతితు నన్నుద్ధరింప । భస్మదాపంబొసంగి తాపసవరేణ్య.

వామదేవ మహాముని పాపముక్తుడగు బ్రహ్మరాక్షసునకు
నితిహాసరూపంబున భస్మధారణక్రమం బెఱింగించుట.

వ॥ అని బహుప్రకారంబుల ప్రార్థింపుచున్న యా బ్రహ్మరాక్షసునకు విభూతిమహత్త్వము సవిస్తరముగా నితిహాసరూపమునం జెప్పెద నాకర్ణింపుమని వామదేవమునీంద్రుం డిట్లని చెప్పందొడంగె.

క॥ పూర్వమున మందరాహ్వయ । పర్వతవరశిఖరమునకు బ్రమథులు గొలువన్
వేఁ । నిర్వాణఫలప్రదుడగు । శర్వుం డేతెంచె నొక్క సమయమునందున్.

మ॥ గరుడాభాస్వరసిద్ధచారణమరుద్గంధర్వవిద్యాధరు
ల్సురయక్షోరగసాధ్యరుద్రవసురక్షోభూతవిశ్వాశ్విను
ల్హరివైశ్వానరముఖ్యదిక్పతులు సేవార్థంబుగా రీమనో
హరుసాన్నిధ్యముజేరవచ్చిరి విమానారూఢులై యంబరుల్.

వ॥ మఱియును సనకసనందనాది బ్రహ్మర్షులును నారదాగస్త్య
మార్కండేయ జాబాలి ప్రముఖానేక దేవర్షులును దక్షాది ప్రజాపతు
లును ఊర్వశీపురోగమాప్సరోగణములును చండికాది మాతృకాగణము
లును నంది మహాకాళాది శంకర కింకరులును శంఖకర్ణ ఘంటాకర్ణ
వీరభద్ర కుంభోదర వృకోదర మహోదర కర్ణధామాధి భూతనాథులు
నురక్తనీల పాండు వర్ణులు ధూమ్ర ధూసర కర్బుర పాలాశ వర్ణులు వ్యా
ఘ్రసూకర భల్లూక దంతావళ సారమేయ సృగాల మర్కటోలూక సిం
హశరభ భేరుండ గృధ్రముఖులును ఏకవక్త్ర ద్వివక్త్ర బహువక్త్ర ని
ర్వక్త్రులును ఏకహస్త ద్విహస్త చతుర్హస్త బహుహస్తులును ఏకనేత్ర
చతుర్నేత్ర బహునేత్రులును దీర్ఘవామన దేహులునయిన భూతగణం
బును పరివేష్టింప సింహాసనాసీనుండయియున్న సమయమున సనత్కు
మారుండను మహామునీంద్రుండరుగుదెంచి సూర్యకోటిసమప్రభుండ
ను బిశంగజటాపటలశోభితుండును నారోలఫాలనయనుండును ఖండేందు
శేఖరుండును నీలగ్రీవుండును నాగేంద్రభూషణుండును వ్యాఘ్రచర్మధా
రుణుండును ఘంటాదర్పణమండితుండును ఖట్వాంగపాశాంకుశత్రిశూల
ధారణుండును నప్రధృష్యుండును ననిర్దేశ్యుండును గాలాగ్నిరుద్రుండు
నయిన పరమేశ్వరునకు నమస్కరించి బహువిధముల ప్రశంసింపుచు కృ
తాంజలిబద్ధుండును వినయవినమిత శిరస్కుండునయి యమ్మహాదేవువలన
సకలధర్మంబులు ప్రశ్నోత్తరంబులవలన నాకర్ణింపుచుండి వెండియు న
మ్మహామునీంద్రుండిట్లని విన్నవించె.

సీ॥ సర్వజ్ఞ పరమాత్మ సర్వలోకశరణ్య సుఖరూప విభు భవన్ముఖమువలన
నపవర్గహేతువులైన ధర్మంబులు వింటి సన్నియును సవిస్తరముగ
నే ధర్మమార్గంబు లెంచిచూచిన బహు ఆయాసజనకంబులగుచునుండు
నటు గాన నే ధర్మమప్రయాసకరంబు నఘనాశనంబు మహాఫలంబు
నాగమశాస్త్రంబు ముక్తిదంబగుచునుండు నట్టిధర్మంబు దెలియనానతిమ్ము
భక్తవత్సల యని నన్ గృపాళుడగుచు నిందుశేఖరుడమ్మౌని కిట్లులనియె.

గీ॥ ధర్మములలోనను త్తమధర్మమగుచు। వ్రతములందెల్లసంచితవ్రతము న
గుచున। ఖిలజంతురహస్యమైయలరుచుండు। దాపసేంద్ర త్రిపుండసంధారణం
బు సాంబమూర్తిని సనత్కుమారుననుభస్మ ప్రభావంబెఱింగించుట. (బు

చ॥ అనివిని మానియిట్లనిరి యో నాథగధీశ్వరా త్రిపుండ్రసా
ధనమున కెద్ది ద్రవ్యమధిదైవములెవ్వరుదత్ప్రమాణముల్
ఘనతరశక్తి యెద్దికతుకంబునన్నియులోకరక్షణం
బునకువచింపగావలయు భూతగణేశకృపాపయోనిధీ

క॥ అనియడిగినమునిపతికి। ట్లనియెన్ శంకరుడు రౌద్రమన నాగ్నేయం
బనగజనుదగ్ధగోమయ। మనిశమునది ధారణార్హమగు విప్రులకు.

గీ॥ నాల్గువర్ణములునాలుగాశ్రమములు। వెలయునట్టిమనుజవితతి కెప్పుడు
భస్మధారణమునఁబోతకంబగును। పాతకములెల్లబస్మమగును.

సీ॥ వర్ణనీయంబౌ ఆదివర్ణత్రయంబును వహ్నిత్రయంబులెల్లత్రయంబు
సవనత్రయంబును శక్తిత్రయంబును వేదత్రయంబును విమలమైన
సత్వాదిగుణములీశానుండును త్రిపుండ్రకాధిదైవతములైయలరుచుండు
రీవేల్పులకుమ్రొక్కి యొలయునామికా మధ్యమాంగుష్ఠాగ్రమానితముగ
బ్రహ్మమయములైన పంచమంత్రంబుల। మఱి త్ర్యంబకాది మంత్రములను
మంత్రితముగజేసిమహితఫాలంబున। దగ్ధగోమయంబు దాల్పవలయు.

క॥ జలసమ్మిశ్రితబస్మము, నలవడఫాలమునసురమునందుభుజముల
న్వాలయుగబూసిననరులకు। గలిమియుబలిమియునుగల్గుగలకాలంబున్.

గీ॥ మనుజులెవ్వరేనిమంత్రంబుదెలియక। భూతిరేఖనుదుటఁబూసిరేని
వారలయినదురితవర్జితులైపరి। శుద్ధులగుచునుందురిదచరిత.

సీ॥ పరసతీగమనంబుపరధనాపేక్షయు బరవస్త్రహరణంబుపరధనంబు
కూటసాక్షిత్వంబుకుత్సితభావంబు వైశున్యమునుసురాపానరతియు
నీచసంసేవయునీచప్రతిగ్రహ మారణ్యదాహంబునన్నృతభాష
కన్యారజస్వలాగణికాదికామినీ సంగమంబునుదివాసంగమంబు
వేదవిక్రయమున్నాదివిక్రయంబు। నాదిగాగలుగుకలుషంబులణగిపోవు
దక్షిణంబునబస్మసంధారణమున। బ్రహ్మగుణగణ్యదివ్యతాపసవరేణ్య.

క॥ శివభక్తనినిందనమును। శివధనహరణంబుమఱియుశివహేళనముల్
భువినొనరించిననరులకుఁ। బ్రవిమలనిష్కృతులులేని పాపములొదవున్,

క॥ హీజాతివారలైనను। భోజనములునునుదుటభూతిఁబూసినమాత్రం

దేశమునసర్వమానవ। పుణ్యజీవులై శివపదంబుఁబొందుదురనఘా,

వ॥ మఱియును మహేశ్వర వ్రతనిష్ఠాత్మలైన మానవులు శతకల్పంబులుబ్రహ్మలోకమునను శతత్రయకల్పములు విష్ణులోకంబునను వసియించి తదనంతరమునఁ బునరావృత్తిరహితంబయిన పరమేశ్వరలోకంబునందు ధ్రువంబుగా నుందురు మునీంద్రా సర్వభూత రహస్యంబైన త్రిపుండ్ర మాహాత్మ్యంబు నీకుం దెలియబలికితి నీయర్థంబు నీచేత ప్రయత్నంబుగాగోపనీయంబుగావలయుననినిర్దేశించి యప్పరమేశ్వరుం డంతర్థానంబునొందునంత సనత్కుమారుండు బ్రహ్మలోకమునకుం జనియెనని చెప్పిక్రమ్మఱ యోగీంద్రుకు బ్రహ్మరాక్షసునకిట్లనియె,

గీ॥ దివ్యఫలదాయిమామక దేహలిప్తభస్మసంపర్కముననీకుబవిత్రమైన
తెలివిచెందెనుగానిర్మలమనీష। నారబసితంబుదాల్చు విజ్ఞానమొదవు.

అనిపలికి॥ చ॥ అగణితసత్కృపాకలితుఁడై మునినాథుఁడు శైవమంత్రితం
బుగనొనరించిపాలమున భూతివిలేపనమాచరించినన్
విగళితపుణ్యమైనయపవిత్ర జగద్భయమాత్మదేహమున్
దిగడుచుబ్రహ్మరాక్షసుఁడు దివ్యశరీరముఁ దాల్చెనంతటన్,

చ॥ గురుచరణారవిందములకుంబ్రణమిల్లితిదాజ్ఞగాంచితా
నరుణనిభప్రభాకలితుఁడై మణిదీప్తవిమానయానుఁడై
హరుపదముంబజించెతగ నాదరణీయుఁడు వామదేవుడుం
ధరణిజరింపగానరిగె ధన్యతనార్తజనాళి బ్రోవగన్.

క॥ ఈకథవిన్నమహాత్ములు। ప్రాకటముగజదివినట్టి బ్రదాత్ములుతా
రాకల్పంబుగనుందురు। శ్రీకంఠపురంబునందు జిరతరభక్తిన్.

గీ॥ పుస్తకమునందుభువనప్రశస్తమైన।బస్మమహిమంబువ్రాసినదృక్తనబవు
భక్తకోటులకొసగినపాత్రులకును। పాపములువాయుహరుకృప భాగ్యమొదవు.

చ॥ శివచరణారవిందములు చిత్తమునన్బజియింపుచుండుడీ
భువనగణేశునిందలచి భూతిలలాటమునంధరింపుడీ
నవనవిరోధికీర్తనము సమ్మతిజేయుఁడుపార్వకాలముం
దివిజమునీంద్రులారజననీ స్తనదుగ్ధములానరెన్నడున్.

వ॥ అనిచెప్పినవిని యమ్మహామునీంద్రులు ప్రహృష్టాంతరంగులై క్రమ్మఱ సూతునకిట్లనిరి.

ఉ॥ శ్రీగిరిజాధినాథపద సేవనసక్తమనోవిచక్షణ
శ్రీగురువర్యవాక్సరణి చేనుపదేశముగాంచువారికిం
బాగుగముక్తిగలుగునని పల్కితికేవలదేశికోక్తిచే
నేగతినిష్టసిద్ధియగు నీకథదెల్పుము మాకునేర్పడన్.

వ॥ అనియడిగిన సూతుండిట్లనియె.

సూతుండు శౌనకాదిఋషులకు భక్తిశ్రద్ధాస్వరూపంబుల
నితిహాసరూపంబుగా నెఱింగించుట.

క॥ శ్రద్ధయెలోకహితంబగు। శ్రద్ధయెనిజజననిపగిది సౌఖ్యములొసగున్
శ్రద్ధాపరులనభీష్టస। మృద్ధులుగాచేయుచుండు రెల్లనుపుర్వుల్.

శా॥ శ్రద్ధాభక్తినమేతులై విబుధులన్ సంప్రీతిబూజించిన
న్సిద్ధించున్నిజకామితార్థములు నిశ్శ్రేయసపదప్రాప్తియున్
శ్రద్ధాహీనులపూజవంధ్యతరు పుష్పప్రాయమైయిష్టసం
సిద్ధింజేయదు సర్వమానవులకుం న్సిద్ధంబుధాత్రీస్థలిన్.

గీ॥ ఓమహాత్ములారయుపదేశమునేకన్న। శ్రద్ధగలిగియునికిసిద్ధిదనరు
నిమ్మహార్థమునకునితిహాసమొక్కటి విన్ననింతువినుడువీనులలర,

క॥ ప్రాంచద్వీపులనరస్వ। త్కాంచీస్థలివెలయునట్టి ఘనతరబహువి
ట్పంచాశద్విషయములను। బాంచాలమనంగనొక్క పట్టణమలరున్,

మ॥ అనిశంబప్పురమేలుఖండిత సమస్తారాతిసంఘాతుడై
హనుమత్కేతుడువిక్రమస్ఫురణ మానాభ్యున్నతస్మారుతా
శవరాట్కేతుడుసత్కృపారసమునన్ సర్వారికేతుండుభూ
జనవిఖ్యాతుడుసింహకేతుడను రాజశ్రేష్ఠుడుద్యన్మతిన్,

ఉ॥ సారబలాఢ్యుడానృపతి చంద్రునకుంబ్రభవించె వైరిసం
హారుడుదుర్జయుండను కుమారుడుశౌర్యకుమారుడర్థిమం
దారుడుశైలజాధిపపదాబ్జవిహారుడు సింధురాజగం
భీరుడుమేరుధీరుడర విందశరోపమసుందరాంగుడై, అంత,

క॥ జననాథనందనుడొక। దినమునమృగయాభికాంక్ష దీపింపధను
స్సునిశితబాణధరుండై। చనియొంగ్కాంతారమునకుశబరులుగొలువన్,

వ॥ ఇవ్విధంబున నమ్మహారణ్యముప్రవేశించి యచ్చటంబరతెంచు
వేదండగండక పుండరీకభల్లూక వరాహమహిషాది దుష్టమృగముల నిద
లింపుచు విహరింపుచున్నసమయమున దద్భటుండయినయొక్కశబరుండు

చండకుండను వాడు మృగాన్వేషణపరుండై వనమునందిరుగుచునొక్కయె
డజీర్ణంబైన దేవాలయమునందు స్ఫటికంబయినలింగముగాంచి దయి
వనియోగమున దానింగొనివచ్చి యారాజనందనునకుంజూపి యిమ్మహాలిం
గమునకేనుబూజనంబొనరించెద దీనింబూజించువిధానంబెట్టిదనవి స్తరము
గానానతీయవలయునని ప్రార్థించిన శబరునకుబరునకు బరిహాసముగా నా
రాజకుమారుండిట్లనియె.

## చండకుండను శబరోపాఖ్యానము,

సీ॥ ఇమ్మహాలింగంబు నెమ్మితోఁ బూజించు క్రమమెఱిగింతు సాంగంబుగాగ
విను మీవు సంకల్పవిధిపూర్వకంబుగా నవవారినభిషేచనంబొనర్చి
యొప్పుగాబిల్వమందునిచియాపిమ్మట నతిశుభ్రపుష్పగంధాక్షతముల
నర్చించిధూపదీపాదికంబులొసంగి నెమ్మదిలోనధ్యానమ్ము జేసి
మొదలజితిభస్మము హారముగనొసర్చి యంతనాల్గోడియుక్తాన్నమా
దరమున మరలనైవేద్యమొనరించి మంత్రపుష్ప వందనాదులుగావిం
పవలయునెప్పుడు,

క॥ క్రమ్మఱబూజించి ప్రసాదమ్ముధరింపదగు నంతతముననుజితాభ
స్మమ్మునివేదించినశ్రీఘనిమ్మునసంతుష్టిజెందు గంగాధరుడుఁన్,

క॥ అనియుపదేశించినవిని జననాథకుమారుపలుకు సత్యంబగుచుం
దనలోనెంచుచుదృఢమతి జని యొమ్మబరుండు దనదు సదనంబునకున్,

చ॥ నిరుపమభక్తినాత్మ తరుణీసహితంబుగనీశ్వరార్చనా
పరతవహించియంతజితిభస్మనివేదనమాచరించి ప్రే
మ్మ నిజభోగ్యవస్తుచయ మంతయొసంగుచుదత్ప్రసాదము
న్నిరమునదాల్చిపిమ్మటభుజించునతండుమనంబురంజిలన్,

వ॥ ఇట్లు శబరీ సమేతముగా శబరుండమ్మహేశ్వర లింగమున
కు దృఢభక్తిపరుండై నిరంతరము పూజనరిబాచరించుచున్నంతగొన్నిదినం
ములకు జితాభస్మరహితంబైన పాత్రము వీక్షించి తత్సంగ్రహణార్థము
గానలు దెసల బరికించి యెందునుం గానక మఱలి నిజ నాసమునకువచ్చి
విషణ్ణచిత్తమున మానవ్రతుండైయున్న నిజవల్లభుంగాంచి తత్కుటుంబి
నియిట్లనియె,

క॥ నీవేటికిచింతిల్లెదు, శైవసమర్చనము లేలసమకూర్పవునీ
భావము దెలియంబలుకుము, నావిని యాశబరుడని యొనతవదనుండై,

గీ॥ అతివవినుమీదినంబుననీశ్వరోప। హారమునకుజితాభన్నమబ్బదయ్యె.
శైవపూజాంతరాయంబుసంభవించె। గాననికనేమియొనరింతుగమలవదన

క॥ గురువాక్యోల్లంఘనమున। దురితంబులుఁబొందుగాన దొయ్యలివినుమా
పరమేశ్వరుబూజింపక। తిరముగబుజియింపనెల్లదృఢమతినెపుడున్.

వ॥ అనిఇవ్విధముననుడివిన ప్రాణవల్లభునకుదత్కాళ్కతంబిట్లనియె.

సీ॥ ప్రాణేశదీనికైబరితాపమేటికి నిపుడొక్కసదుపాయమేనుగంటి
బహుదారుమయనిజగృహదాహమొనరించి తనమేనువైచిదగ్ధంబుజేతు
దద్భస్మముననివేదదపమావరింపుము పరమేశ్వరునకుసాదరతమెఱయ
ననివిన్నవించినదనపత్నివీక్షించి శబరుండుపలికెవిస్మయమునొంది
సరసధర్మార్థకామమోక్షములకెపుడు,
సాధనంబునుఖోహణంబు సకలభోగ
భాజనముసదయావనంబైనతనువు,
నెట్లువిడిచెదు సంతానహీనవగుచు.

వ. అనిపలికినశబరునిఁగాంచిశబరియిట్లనియె.

క॥ పరజనులకుఁదానిచ్చిన, శరీరముననుకృతమొదవు సాక్షాజ్జగదీ
శ్వరునకొసంగినతనువుల, వరపుణ్యంబెన్నదశమె వాక్పతికైనన్.

ఉ॥ పూర్వభవాంతరంబులను బుణ్యములెన్నియొనర్చియుంటినో
పర్వతకందరస్థలిదపంబులనేకియునల్పియుంటినో
సర్వసరిజ్జలంబులభృశంబుగమజ్జనమాడియుంటినో
శర్వసమర్చనంబునకుసారనిజాంగమొసంగగాంచితిన్

వ॥ అని పలికి నిజవల్లభు నొడంబఱిచి పుణ్యజలావగాహనం బాచరించి శుచిభూతగాత్రయై హరిద్రాంజన కుంకుమ గంధపుష్పాద్య లంకృతయై నిజగృహద్వారంబున నన్నలముదరిగొల్పి ప్రదక్షిణత్రయంబొనరించి యప్పీఠహోతృనకునభిముఖంబుగానిలిచ్చిగురువందనంబుగావించి యమ్మహాదేవుం దనమనంబున దలంపుచు గృహీతాంజలియై యిట్లనిస్తుతియించె.

ఉ॥ దేవమరింద్రియంబును బ్రదీప్తసుమంబులు దేహమిష్టసం
భావితగంధధూపమతిదాసురచిత్తము దీపమెన్న బ్రా
ణావళియే హవిస్సుకరణంబులు మీకుసితాక్షతంబులై
జీవితపూజనంబిపుడుచేసెదనయ్యకృపాపయోనిధీ.

గీ॥ సర్వలోకాధిపత్యంబుసర్వమైన, బ్రహ్మపదమైనవలదు మీపాదమాన

తావకపదాబ్జభక్తిచిత్తంబునం,దే। వెలయఁజేయుము భవశతంబులకునైన.

క॥ అనిప్రార్థింపుచుశబరుని, వనితామణిధీరవృత్తివహ్నిజ్వాల
స్థానమరలప్రవేశింపుచు। దనమేనుదహింపఁజేసెఁదక్షణమందున్.

క॥ అంతజితాభస్మములేక। త్కాంతుఁడుదాసంగ్రహించితగకుటిరోపాం
తంబునశైలశుతా। కాంతునిపూజనమునర్చ్యగాతుఃమగ్నుఁడై.

సీ॥ శబరుండుశివపూజసలుపుచువిస్మృతుఁడై మహితప్రసాదసంగ్రహణమునకు
నెప్పటియట్లదానొప్పఁగాఁబిలిచిన దనపత్నివచ్చిముందటనునిలిచె
నంతనాశబరుఁడత్యద్భుతస్వాంతుఁడై ప్రాంజలియైయున్నపడఁతిఁగాంచి
నిర్దగ్ధదేహవైనీవెట్లువచ్చితి వీవిపుడునిజాలయంబెట్లుపొడమె
తే॥ మునననగ్నిదహించుభూసురుండు। తెగదహించుటశాస్త్రసిద్ధంబుదలప.

క॥ అటుగాపునగృహయుక్తముగ। జటులజ్వాలాగ్నిదగ్ధసర్వాంగికవై
యెటువలెవచ్చితివిప్పుడు।నిటలాక్షునిమహిమదెలియనేర్తురెమనుజుల్,

వ॥ అనివిస్మయాక్రాంతచిత్తుండై యడిగినశబరునకుశబరియిట్లనియె.

మ॥ దహనజ్వాలలయందుఁజొచ్చి సుఖనిద్రంజెందితినిర్మాల్యసం
గ్రహణార్థంబుగబిల్వఁగావినుచు జాగ్రత్త్వంబుసంధిల్లినా
గృహముందేహముఁబూర్వరూపములభంగింజెందనేతెంచితిన్
మహితంబైనశివప్రసాదమిడినన్మన్నించుఁబ్రాణేశ్వరా.

సీ॥ అనియివ్విధంబుననతిశయప్రీతియానురాగంబుదోఁపఁబరస్పరంబు
శబరదంపతులుదాసంభాషణముసేయు నవసరంబునవిస్మయముజనింప
దివినుండివచ్చెదేదీప్యమానంబగుమణిమయంబైనవిమానమొకటి
యంతనయ్యిరువురనతిస్తోత్రంబుపుష్పకారూఢుఁజేసిరీశుదభటులు
భవ్యశివపారిషదకిరస్సరస్సమును। విమలతరమైనదివ్యదేహములుదాల్చి
సిద్ధచారణగంధర్వసేవ్యమైన, శ్రీసదాశివలోకంబుఁజేరిరపుడు.

వ॥ ఇట్లు శబర దంపతులు శ్రద్ధాపూర్వకంబుగాఁబరమేశ్వరపూ
జనంబాచరించి నిజదేహంబులతో మహాయోగిజనసంభావితంబయిశివలో
కంబునకుంజని యందుబరమానందంబున నుండిరనిచెప్పి సూతుండిట్లనియె.

క॥ కులవిద్యాచారంబులు। దలపఁగఁబనిలేదుభక్తితాత్పర్యముచే
నళినాక్షునిబూజింపుచు। విలసిల్లెదుఘనునిబోలు విజ్ఞులగలరే.

క॥ ఈశబరోపాఖ్యానము। వ్రాసినజదివిననువిన్న వారలకుభవా
నీశుకరుణాకటాక్షా। వేశంబునఁజెందుశిరులు విద్యాసిద్ధుల్.

వ॥ అని చెప్పి సూతుం డిట్లనియె:

చ॥ స్తుతమతులార క్రమ్మఱ విశుద్ధతసీ యనుమామహేశ్వర
వ్రతపరిపూర్ణపుణ్యకథ రంజిలఁ దెల్పెద నాలకింపుఁడీ
సుతపశుమిత్రబాంధవ యశోబలవర్ధనమార్యవంద్యమున్
సతతశుభాస్పదంబదియు శాశ్వతముక్తిఫలప్రదంబగున్.

—* ఉమామహేశ్వర వ్రతమునందు శారదోపాఖ్యానము, *—

క॥ జననుతుఁ జార్యావర్తం, బునఁ విశ్వరథుండనంగ భూసురవర్యుం
డనఘాత్ముఁడు గలఁడొకరుఁడు, మనసిజమదహరణభక్తిమార్గరతుండై

క॥ ఆవిప్రకులోత్తమునకు, దైవనియోగమునఁ జేసి తనయారత్నం
బావిర్భవించె నొక్కతె। సావిత్రీప్రతిభ గలిగి శారద యనఁగన్.

సీ॥ ఆకన్యకారత్నమష్టవర్షంబుననుండఁ జూచి తజ్జనకుఁడంత
వైవాహికమొనర్పవలయునటంచును మదినిశ్చయించి సమ్మదమువిలయ
నొకవిప్రసుతునకు నకళంకమతినిచ్చె నంతనాద్విజుడు మధ్యాహ్నసమయ
మునగృతోద్వాహుఁడై మొనసి సాయంకాలమున సరోవరతీరమునకు నరిగి
యచటసంధ్యాదికృత్యంబులాచరించి
బెర్మి జనుదెంచు నేడవిధి ప్రేరణమునఁ
జేసి పన్నగదుష్టుఁడై చేష్టలుడిగి
యాథరామగుడపగతప్రాణుఁడయ్యె.

వ॥ తదనంతరంబ సకలబంధుజనములు బరతెంచి హాహాకారములతో విలాపములాచరించుచు నిజకర్మయోగమున మరణము నొందిన మావిప్రునకు సౌర్ధ్వదైహికాది విధానములాచరించి రంతనాభూసురాంగనయును నిజపతివియోగమున జేసి విరహితాలంకారయు నత్యంతదుఃఖాక్రాంతయునై నిజజనకమందిరమునందు నెడ.

శారద దీర్ఘసుమంగలియగుట.

శా॥ శ్రుత్యాచారపరాయణుండు జపనిష్ఠుండాగమాంతజ్ఞుఁడుం
బ్రత్యాహారసమాధిధారణము ప్రవ్యక్తయోగాద్భుతా
దిత్యద్యోతనుఁడీశ్వరాంఘ్రికమలాధీనస్వచేతస్కుఁడై
జాత్యంధుండగునై ధృవుండనుమహాత్ముండేవుతేతెంచినన్.

క॥ ఆస్త్రాతియునాద్విజునకు। స్నానాధికపుబలను మధురసాహారముల
న్మానితమహోపచారవి। ధానంబులపూజసేసె దద్ధయుభక్తిన్.

గీ॥ ఇట్లుపూజించి మ్రొక్కిన యిరతిమెచ్చి
మాద్విజన్ముడుజాత్యంధు డగుటజేసి
లలనవిశ్వస్తయగుటదా దెలియకలేక
పలికెదీర్ఘసుమంగలీభవయటంచు.

క॥ ఈవిధముననావిప్రుకు, దీవించినయింతియని యెంధీరోత్తమనే
నేవిధిచిరంటినగుదుమను, దావిశ్వస్తననినుడివేదధ్యముగాఁగన్,

వ॥ మహాత్మామీరలమోఘసంకల్పులును యధార్థవాదులును మహర్షిసత్తములు గావున భవదాశీర్వచనంబెల్ల సంఘటింప నేర్చు దురంతచింతా భరాక్రాంత నైయున్న నన్నుద్ధరింప మీరలు దక్కనొండు శరనంబులేదని చరనంబుల వ్రాలియున్న సారదం గటాక్షించి యత్యంత కరుణారస పూర్ణహృదయుడై యమ్మహామునీంద్రుండిట్లనియె,

చ॥ కమలదళాక్షి యేనిపుడు కన్నులఁగాననివాఁడ నౌటనె
య్యమునదభుక్తిఁగానిను శుభాంగవిగమ్మనియే వచించితిం
బ్రమదముదోఁపనీదయిన భక్తికిమెచ్చితిఁగానినిన్నని
క్కముగజరంటి జేతుఁగలకాలమునుల్లము పల్లవింపఁగన్.

క॥ చతురనుమామహేశ, వ్రతనియమమొనర్చి వృషబవాహుబవాని
న్మతినిల్పి పూజసల్పిన, నతిశయసౌభాగ్యమొదవు ననవరతంబున్,

వ॥ అనినసారదయిట్లనియె,

క॥ మునినాధనీయనుగ్రహ। మునజేసెదనీవ్రతంబుముదముదలిర్పన్
జనవినుతసవిస్తరముగ। వినుపింపుముదాని తెలుఁగువిశదముగాఁగన్.

వ॥ అనియడిగిన నమ్మహానుభావుండిట్లనియె.

గీ॥ చైత్రమున నైనమార్గశీర్షమున నైన। శుక్లపక్షంబునందులశుభదినముల
దనరులనదష్టమీ చతుర్దశులయందు। వ్రతమునలుపంగవలయునవశ్యముగను

ఉమామహేశ్వర వ్రతక్రమము దెలుపుట.

సీ॥ ప్రత్యూషమునసరిత్పావనోదకములస్నానంబొనర్చినిష్కలుషమతిని
ధౌతవస్త్రంబులుధరియించి దేవర్షి పితృతిర్పణములుసంప్రీతి జేసి
క్రమ్మఱనిజమందిరమ్మునకేతెంచి, ఫలపుష్పతోరణభ్రాజితంబు
నతిరమ్యమును వితానాలంకృతంబును మణిమయంబై నట్టిమంటపమున
బంచవర్ణవిరాజితపంచపద్మ। రంగవల్లులుదీర్చిసంరంభమెసగ (యు.
దండులన్యస్తకలశవస్త్రములమీద । గనకమయపార్వతీశులనునుపవల

మ॥ కలుషాపద్వినివారణార్థముగ సంకల్పంబు గావించి ని
శ్చలభావంబున బార్వతీశ్వరుల శశ్వద్భక్తి బూజించి యం
జలిబద్ధుండు నిమీలితేక్షణుడునై సంతానసౌభాగ్యము
ల్వెలయం బ్రార్థనసేయగా దగు యథావిధ్యుక్తమార్గంబునన్.

గీ॥ అనిన శారద పలికె నో మునివరేణ్య । సిద్ధముగ మన్మనోరథసిద్ధి గాగ
సమ్మతంబుగ మీరలిచ్చట వసించి । ఇమ్మహావ్రతరాజ మీడేర్పవలయు.

క॥ అని చెప్పిన మునివరులా । సనమున నుత్సాహమొదవ సాదరయు ననస
జ్జనబంధు సమ్మతంబుగ । బనుపడ దద్వ్రతమొనర్చె బాలిక భక్తిన్.

పంచచామరం॥ మహాప్రసూనభాసమాన మంటపాంతరంబున
న్మహీసురోత్తమోపదిష్ట మంత్రతంత్రదీక్షలన్
మహేంద్రముఖ్యదేవమాని మాన్యమైన యా యుమా
మహేశ్వరవ్రతంబొనర్చె మంజువాణి యంతటన్.

క॥ కూర్పాసకాంశుకంబులు । శూర్పయుగంబులు గంధసూత్రములులస
త్కర్పూరవీటికాదులు । నర్పించెను వాసినులకు నతిదృఢభక్తిన్.

వ॥ ఇవ్విధంబున నాశారదావధూటి దనకున్నై ధృవ మహామునీం
ద్రుండాచార్యుండుగా మార్గశీర్షమాసమున శుక్లపక్ష చతుర్దశీ దిన
మున నుమామహేశ్వరవ్రతం బుపక్రమించి యథావిధ్యుక్తంబుగా భక్తి
శ్రద్ధాసమన్వితయై యొక్క సంవత్సరము సాంగముగా నాచరించి తద
నంతరమున వ్రతోద్యాపనము గావింప సమకట్టి నిజమందిరంబలంకృతంబు
గావించి క్రమ్మఱ బూర్వోక్తంబైన దినంబునం దుపవసించి పుణ్యతీర్థజ
లస్నాతయు ధౌతపరిధానధారిణియు మౌనవ్రతపరాయణయు నై సాయా
హ్నసమయంబున గృహంబు బ్రవేశించి యచ్చట కదళీకాస్తంభశోభితమును
నవామ్రపల్లవతోరణమాలికాలంకృతంబు బహువిధఫలపుష్పమంజరీసమే
తమును రక్తరాంకవవితానాలంకృతమును స్వస్తికపద్మకాదివిచిత్రరంగవల్లి
విరాజమానమునైన మంటపప్రదేశమున సువర్ణఖచితంబైన భద్రపీఠము
నందు జాతరూపమయములగు భవానీశంకర ప్రతిమలు తండులన్యస్తకలశవ
[illegible]పరిభాగమున నిలిపి భూసురకృత పుణ్యాహమంత్రఘోషణములును న
నేకవిధమంగళవాద్యధ్వనులును జెలంగ సంకల్పంబొనర్చి హృత్పద్మమధ్య
మున గౌరీశ్వరధ్యానము గావింపుచు నావాహనాసనార్ఘ్య పాద్యంబులను
బంచామృతస్నానవిధులను రుద్రసూక్తాభిషేకములను దుకూలాంబరయజ్ఞ

వస్త్రసమర్పణంబులను మణిమయభూషణములును ఘుమఘుమితగంధ లేపనములను హరిద్రాకుంకుమాక్షతములను కమలకల్హారమాలతీమల్లికాది ప్రసూనార్చనములను కాలాగరుదశాంగధూపములను కర్పూరనీరాజనం బులను మధురఫలోపహారములను మంత్రపుష్పప్రదక్షిణనమస్కారములు ను ననేకవిధములం బూజింపుచు నారాత్రి ప్రథమద్వితీయతృతీయయామం బులు గడపి జాగరణంబొనరింపుచుండు నంత దైవవశంబునం దన్మహోత్సవ సందర్శనార్థ సమాగత పౌరజానపద సువాసినీబ్రాహ్మణజనములు నిద్రావ శులై యున్న సమయమున.

గీ॥ శారదయు నైత్యవుండు నిశ్చలమనీష। నాలుగవయామమున పూజనము
లుసలుప। గజముఖుని తల్లి యాశ్రితకల్పవల్లి। యంబికాదేవి ప్రత్యక్షమ
య్యెనపుడు.

ఉ॥ ఆసమయంబునందు దగ నంధకుడై నమహామునీంద్రుడు
న్భాసురకాంతియున్భుజగభూషణసాధ్వికి సాగి మ్రొక్కి పా
ధ్యాసనసంవిధానముల నర్చితగా నొనరించిన న్మహో
ల్లాసముతో భవానియును లాలితభాషల వారికిట్లనెన్.

క॥ మీభక్తిశ్రద్ధలకును। మీభాస్వద్వ్రతమునకును మెచ్చితి భవదీ
యాభీష్టార్థము సంగెద। నోభూసురవర్య వేడుముత్సాహమునన్.

వ॥ అనియానతిచ్చిన యమ్మహాదేవికి బ్రణమిల్లి ధృవమహామునీం ద్రుండిట్లనియె.

శా॥ దైవాధిష్ఠితకర్మయోగమున జాత్యంధుండనై యుండనో
దేవీ నిష్కృతియైన యీవనిత భక్తిశ్రద్ధ పూజింపనే
జూ వేదీర్ఘసుమంగలీభవ యటంచున్ స్వస్తిగా బల్కితి
న్నావాక్యంబు యథార్థమౌనటుల నానందాప్తిగావింప వే.

క॥ పతితోడుత చిరకాలము। నతియైతి మెలంగునట్లు నావిస్మృటస
త్సుతునొకని బడయునట్లుగ। నతివకు వరమిమ్ము మది మహాదర మొదవన్.

క॥ అని ప్రార్థించిన విప్రుని। వినయోక్తులకలరి శైలవిభుకన్యక స
మ్మానమున దయుదలుకొత్తగ। వనితన్వీక్షించి పలికె వాక్యప్రౌఢిన్,

శారదయొక్క పూర్వజన్మవృత్తాంతము దెలుపుట.

ఉ॥ ఓవసుధామరేంద్ర వినుమొక్కటి జెప్పెద నీలతాంగి మున్
ద్రావిడదేశమందొక ధరామరవర్యు ద్వితీయపత్నియై

పావనశీలవృత్తముల భావజతంత్రకళానుభూతినా
నావిధకైతవంబులు మనంబలరించుచు నుండెధరిత్రిలోన్.

గీ॥ అద్విజన్మాగ్రగణ్యుడపార్ణిశంబు। జలుతొప్రాయంపుప్రపత్నిమచ్చికలుద
గిలి। యగ్రభార్యాపరిత్యాగమాచరింప। నదియునసపత్న్యయైమృత్యుప
థము జెందె.

క॥ ఆ రెండవభార్యయుశృం। గారవిభూషణదుకూలకలితాంగియునై
గౌరీపూజలుసలుపుచు। సారాచారములవెలసె జనులునుతింపన్.

మ॥ స్ఫురదాకారవిలాసవిభ్రమములం బొల్పారిపాత్రిణశత
త్పరయై భామయుటంచు పేరువెలయం బఖ్యాతయైయుండగా
బొరుగింటన్వసియించువిప్రుడొకడా పూబోణివీక్షించితత్
త్స్మరపీడితుడయ్యెమన్మథశరక్షుణ్ణాంతరంగంబునన్.

గీ॥ ఆద్విజన్ముడువశ్యమంత్రౌషధాది। సాధనములెన్ని చేసినజడతలేక
తనువరింపనిభామనుగనితదీయ।నంతమాపేతు గ్రుక్కిళ్ళుమ్రింగుచుండె

వ॥ ఇట్లుదురంతరంబైనపిపగేహినివ్యామోహంబున విప్రలంభ
వ్యథాశిథిలీకృతమానసుండై కోపతామ్రమాతృయుగునక్కామిని చేనివారితుం
డయి యాకాముకభూసురుండు నిరాశుండై కొంతకాలమునకు దదీయధ్యా
నపరాయణత్వమున గావశత్వమునం జెంది క్రమ్మఱ విప్రకులమున సంభ
వించి యీజన్మమున దీనిం బాణిగ్రహణముగావించి యాదినమున నిధనం
బున విధవంబునొందెను విన్మత్తకాశినియు పతివ్రతయగు నిజసపత్నికి భ
ర్తృవియోగంబొనరించెంగావున దద్దోషముననీభవమున నిట్టిదురవస్థప్రా
ప్తించెననయానతిచ్చి యమ్మహాదేవి వెండియునిట్లనియె.

గీ॥ ఆద్విజన్మకులావతంసాగ్రపత్ని। పతివియోగాభితప్తయైపలవరించి
కాలగతి జెందిభుజగియై కార్యమునను। గలుషమతిదీనిభర్తను గరిచిచనియె

క॥ సతిపతులకెడలువాపిన। యతివలు కౌమారసమయమందే లనువిని
ర్గతభర్తృకలైయుందురు। సతతము[illegible]ప్తజన్మసముదయమందున్.

మ॥ వినుమీశారదపూర్వజన్మమున సర్వదేవతాపత్నియై
ననుపూజించుటనిమ్మహావ్రతము సానందంబుగా జేయుట
న్ననులోకోత్తరునిభజించుటను ఖండీభూతదుర్దోషయై
ఘనకల్యాణము జెందగాగలదు నిక్కంబారయన్ భూసురా.

సీ॥ ఆభామహృదయేశుడగుభానుశేంద్ర్యుండుదనపత్నిమదిలోనతలచితలచి

కొంతకాలంబునకెంతయుఁడునమేను విడిచి బ్రహ్మబాంధవ్య విషయము నను। విప్రుఁడై జన్మించి వేదశాస్త్రజ్ఞుండు ధనవంతుడునుగృతో ద్వా హుఁడగుచు। నున్నవాడ చటికిమున్నాటయిరువది యోజనంబులదూ రమున్నయుండు। నాకీజన్మసమాగమంబందుచుండు। స్వప్నసమయం బులందునీచంచభాషు। యంతమీఁదట వేద వేదాంతతత్వ। ధన్యుడయి నట్టియొక్కనందనునిగాంచి.

వ॥ అనియమ్మహాముసీంద్రుదునకు దెలియంబలికి శారదంగాంచి గౌరీదేవియిట్లనియె,

మ॥ యువతీపూర్వభవ ప్రసిద్ధపతి సంయోగా ప్తినీయందుసం
భవముఁజెందుగుమారుఁడొక్కరుడు రూపఖ్యాతుఁడామీఁదటన్
భువనమాంగల్యతనీవిభుంగలసి సంతోషంబువర్ధిల్లనీ
భువిలోనస్విహరించిశాంకర పదంబుఁజేరుమారూఢిగన్,

క॥ అనినిర్దేశించిజగ। జ్జననితిరోహితమునొందె సంయమివర్యుం
డునుశారదచేదగపూ। జనమందినిజేచ్ఛనరిగె నమ్మరలీలన్.

వ॥ తదనంతరంబ ప్రభాతసమయమున నాసారదయు గాత్యకరణీ యములునిర్వర్తించి వ్రతాంగంబయిన హోమముగావించి కుటుంబసంప న్నులును శ్రోత్రియులునైన బ్రాహ్మణజనములకు గోభూహిరణ్యాదిదానము లును వస్త్రకలశద్వయసమేతములైన ప్రతిమాయుగ్మములును దానములొ నరించి బ్రాహ్మణ సమారాధనములుగావించి తదాశీర్వాదములుగైకొని తానునువిఘుసాన్నపారణనమై యనుదినమునుభవానిశంకరులందనమనము సనారాధింపుచు పితృగేహంబున సుఖమునసుండెనని చెప్పి బ్రహ్మఅనూతుం డిట్లనియె,

క॥ అంతటనాసారదయును। సంతసములుజెందిస్వప్న సమయములందు
న్నెంతనయుసబ్రతిదినమును। గాంతునింగలయుచుండెగౌరీమహిమన్.

గీ॥ అధరామరుండునట్లుప్రతినిశయందు। సమ్మదమునస్వప్నసమయమందు
నావధూటిసురత మనుభవింపుచుండె। దైవమాయచేసితథ్యముగను.

వ॥ ఇట్లుగౌరీప్రసాదమునవరముపడసి ప్రతిరాత్రియందునాత్మేశ్వ రుండయినభూదేవుని సమాగమంబుజెందియుండ నంతటకతిపయదినములక వ్వధూటియంతర్వత్నియైయున్న దల్లక్షణములు పరీక్షించి పురమునంగ లుగు వృద్ధబాంధవ జనములండఱు నయ్యంతంగాంచియిది పుంశ్చలియనిమ

నంబుననంశయించి యందఱునొక్క యోధకుంజనుదెంచియబ్బాలికనచ్చో
టినిరావించి తిరస్కారపూర్వకంబుగా నందఱు నైక మత్యంబున నిట్లనిరి.

గీ॥ భామనీవిభుండు పరలోకగతుఁ డయ్యె। నిపుడునీకుగర్భమెట్లుగలిగె
దధ్యముగపసింపుతబ్బిబ్బులాడిన। శిక్షకవార్లు రాల వీక్షణమున.

క॥ అనిభర్జింపుచునడిగిన, జనములవాక్యములకులికిసంత్రాసమున
న్వనితయుసిగ్గుజనింపగ, బనుపడవారలకుమారుపలుకకయుండెన్.

వ॥ ఆసమయంబున.

ఉ॥ ఆదరమింతలేకయపు డార్యజనంబులుమంతనంబున
న్వేదపురాణశాస్త్ర పదవింబరికింపుచుజారిణీగుణో
న్మాదినిదీనినీక్షముణనస్వపనంబునుగర్ణనాసికా
చ్ఛేదముగోత్రదూరతయు జేయుదమంచునునిశ్చితాత్ములై.

గీ॥ శారదయునుదనకుశరణమెవ్వరులేక, మానభంగభీతిమదినిదోప
ధీరయగుచుపార్వతీపరమేశుల, జిత్తమలరగాభజింపుచుండె.

వ॥ ఆసమయంబున.

సీ॥ కామినికినిబహిష్కారంబుగావింపదలచినసభికులతలపెఱిగి
సందేహములుమానియందఱువినుచుండ నశరీరవాణియిట్లనుచుబలికె
నీసాధ్వీసౌజన్యభాసమానసుశీలసరసవివేకభాస్వచ్చరిత్ర
యీమానవతిదేవతామహత్వంబున గర్భంబుదాల్చె నిష్కలుషవృత్తి
నీవధూటినిబరికెనులెవ్వరేని, జారకాంతయటన్నవాక్షణమునందు
వారిజిహ్వాలుతునియలువయ్యెలగుచు,జగతిపైబడుమదికివిస్మయముదోప.

క॥ అనిభయమొందవగబలికిన। వినియందఱుపరమహర్షవిస్ఫారితలో
చనులైతమమనములనా। వనితపతివ్రతయటంచువర్ణించిరొగిన్.

వ॥ ఆసమయంబున నివ్వెఱగందియున్న సభ్యులంగనుంగొని తత్వ
విదుండైన యొక్కవృద్ధవిప్రుండిట్లనియె, నీప్రపంచంబంతయునీశ్వరమా
యామయంబీసంసారచక్రంబునందు భావ్యాభావ్యంబులులేవు నీయర్థంబు
భగవంతుండైన పరమేశ్వరుండెఱుంగుంగాని యితరులకుందెలియునలవిగా
దు తొల్లి యువకేతుండనురాజర్షి వీర్యంబు జలంబు లంబడిన దజ్జలపానం
బొనరించి యొక్కకన్యక గర్భంబుధరియించె విభాండక మహామునీంద్రు శు
క్లంబు పానంబు సేసి యొక్కహరిణిగర్భంబుదాల్చి ఋష్యశృంగుండను మ
హామునింగాంచె సురాష్ట్రుండను రాజు దేహంబు స్పృశియించియొక్కరు

ర్ంగిగర్భిణియై తామసుండను మనువుంబడసె నిత్తైలంగనను పరిచరుండ గు వసురాజ్యవీర్యంబు యమునాజలంబులంబడిన నందొక్కమత్స్యంబు ద్రావుటంజేసి తద్గర్భంబున సత్యవతిసంభవించె మహిషీగర్భంబున మహిషాసురుండు జనియించె స్త్రీపురంబునం గల్గునారీజనంబు లొక్క కారణంబునగర్భంబుదాల్చిరి వసుదేవసమాగమంబులేక రోహిణీదేవిగర్భంబు దాల్చిబలభద్రునింగాంచెజాంబవతీనందనుండైనసాంబునిజఠరంబునమహర్షిశాపంబునంజేసియొక్కముసలంబుద్భవించె యువనాశ్వుండనురాజును నీంద్రాభిమంత్రితంబులైన జలంబులుద్రావ తద్గర్భంబునమాంధాతయను రాజుద్భవించె గావున నివ్వనితయువారలయట్లమహావ్రత ప్రభావంబువలనను మహర్షి పాద సేవనంబువలన నిందితంబైనగర్భంబు దాల్పబోలు దీనికిసంశయింపవలవదే తద్గర్భలక్షణంబు నారీజనంబులు రహస్యంబుగా నడిగిన నీయర్థంబువిస్పష్టంబగునని పలికినవావృద్ధబ్రాహ్మణువచనంబులకు సమ్మోదించి యోషిజ్జనంబు లేకాంతంబుగా నాశారదావధూటి నాశ్వాశ్వాసించియిట్లనిరి.

గీ॥ పురుషసంగమమునఁ బొలతులుగర్భంబు
దాల్చియుండు రెపుడు ధాత్రియందుఁ
బురుషహీనవగుచు బొందుగాగర్భిణి
వగుటకేమి హేతువంబుజాక్షి.

క॥ లోకంబులోననిట్టి, యనేకంబులుగలవుదలఁపనిదియుబ్బరమే
యేకాంతభావమొప్పగ, నోకోమలిమాకుదెలుపుమల్లంబలరన్.

సీ॥ అనినశారదయిట్టులనియెవారలతోడ వినుడొకదినమునవిప్రవరుఁడు
జాత్యంధుడైనట్టిసంయమిచనుదెంచి యస్మత్కృతార్చన కాత్మనలరి
మాంగల్యవతివగు మనిపల్కియటమీఁద నాదువృత్తాంత మంతయును
దెలిసి । తనవచనంబుతథ్యంబుసేయఁదలంచి రంజిల్లుగౌరీశ్వరవ్రతంబు
సేయనియమించె నట్లనే జేయుచుండ
నంతగౌరీప్రసన్నయై యానతిచ్చె
వత్సతత్పూర్వభవపతి స్వప్నసంగ
మంబునజనించునీకుఁ గుమారుఁడనుచు,

గీ॥ ఇదియుమామకవృత్తాంతమింతకన్న । నన్యమొక్కటి యెఱుగనోయతివ

లారా! సకలమునకును భగవంతుఁ డొకఁడె సాక్షి, యితరజనులకు నీయర్థ మెఱుఁగనగునె.

క॥ అని శారద వచియించిన, విని యందఱు నిది దలంప విధికృతమనుచున్
ఘనసంశయవిరహితులై, చనిరి నిజస్థానములకు సమ్మదలీలన్. అంత.

క॥ నవియగు నెలనా శారద, సదమలగుణహారు వేదశాస్త్రవిచారున్
మదమాత్సర్యవిదూరు, న్మదననిభాకారు నొకకుమారుని గాంచెన్.

వ॥ అంత నవ్వనితయు బితృసోదర మాతృబంధు మిత్రసమేతంబుగా నాత్మనందనునుపలాలనంబొనర్చుచు సుఖంబున నుండు నెడఁ గొన్ని దినంబులకు నొక్కపర్వకాలంబున గోకర్ణక్షేత్రమునకుఁ బ్రాగ్దక్షిణపశ్చిమోత్తర దేశంబులం గల్గు సమస్తజనంబులుం జనుదెంచుచున్నయెడ నాశారదయుఁ గుమారపితాదిసహితంబుగా నాస్థలంబునకుం జని యందు స్నానదానాదికంబుల రుద్రాభిషేకపూజామహోత్సవంబుల భూసుర సమారాధనంబులం గొంతబ్రొద్దుగడపి యొక్కమంటపప్రదేశంబున గూర్చుండి సకలప్రజాసందర్శనంబు గావింపుచుండు నెడ నచ్చటికి దైవవశంబున మున్నుప్రతిరాత్రియందు స్వప్నసమయంబునం గానంబడుచున్న పాండ్యదేశ సమాగతబ్రాహ్మణునిం గాంచి భవాంతర నిజవల్లభుండు గావలయునని సంశయావిష్టచిత్తయై తదేకధ్యానమున నిరీక్షించుచుండ నాసమయమున నాభూసురశ్రేష్ఠుం డమ్మానినిం గనుంగొని తనకు సార్వకాలమును స్వప్నసమాగమం బొనరించు నింతి యిదియ కావలయునని మనమున సందేహింపుచు నాకామినిముఖలక్షణంబులు నిరీక్షింపుచు దత్సమీపంబునకు వచ్చి యక్కోమలితో నిట్లనియె.

క॥ మదిరాక్షి నీస్థలంబె, య్యది నీ తలిదండ్రు లెవ్వ రభిధానంబె
య్యదియీ బాలకుఁ డెవ్వఁడు, హృదయేశ్వరుఁ డెవఁడు నుడువు మింతయుఁ
దెలియన్,

మ॥ అనినన్నాదరయా ద్విజేంద్రునకు నాద్యంతంబుగా భావ్యలో
చన యైయాత్మకథానులాపములు లజ్జానమ్రవక్త్రంబుతో
వినుపింపన్విని యెంతకష్టమనుచున్ విప్రుండు కారుణ్యమున్
జనియింపం దలయూచి సస్మితముగాఁ జంద్రాస్యతో నిట్లనున్.

సీ॥ వనిత నీవివాహదినమున దప్పక యుండ, నీవిభుండు దీర్ఘనిద్రఁ జెందె
నీకుఁ బూరతిలక మెట్లు నీకు జనించెఁ, దెలియఁ బలుక వలయు దీనివిధము,

క॥ అనిపరిహాసముగాఁబలి, కినవిప్రునివాక్యమాలకింపుచు లజ్జా
వనతాస్యయగుచునప్పుడు, వనితామణియూరకుండె వచనరహితయై,

సీ॥ ఇవ్విధంబుననుండి యెలనాగ యొక్కింత దడవు విచారించి ధైర్యమూది
యాభూమిసురునకిట్లని పల్కె నప్పుడో యనఘ నీవిట్లు నన్నడుగ నేల
ననునీ వెఱుంగుదు నిను నే నెఱుంగుదు మనలకిర్వురకును మనసు సాక్షి
సంఘటితంబగు స్వప్నసమయంబునందుల నన్యోన్యసౌహార్దమలరుచుండ
నుదయమందెను శారదేయుండనంగ, ధీరుడితడనుసర్వంబు దెలియబల్కి
తద్వ్రతఫలంబులోన నర్ధంబొసంగి, నిజతనూభవుని చ్చె నాద్విజునకపుడు.

ఉ॥ భూసురశేఖరుండు నిజపుత్రికఁ గౌఁగిట గారవించి సం
తోసము లేక దానితలిదండ్రులచేత ననుజ్ఞ గాంచి సో
త్సాహము మీఱ ధాత్ర లిఖితంబు యథాస్థితి దప్పకుండఁగా
నానతిఁ జేపట్టుకొని యాత్మపురంబున కేగు లీలతోన్,

మత్తకోకిల, ఇత్తెరంగున వర్ధరామరుఁ డింటికిం జనుదెంచి యం
మత్తకాశిని నాత్మగేహిని మాడ్కి నెంమది నెంచుచున్
నృత్తగీతకళాదివిద్యల నెమ్మిఁ గాలముఁ బుచ్చుచున్
జిత్తసంభవకేళి దేల్చె విచిత్రబంధములొప్పగన్,

వ॥ ఇవ్విధమున నాదంపతుల శాంతరతి కాముల్లైరతి కాలముల చం
దమునం బ్రవర్తింపుచు ననేకసంవత్సరములు భూతలమున యథేష్టభోగ
ములననుభవింపుచుండిరి యంతఁ గొంతకాలమునకా విప్రుండు విగతజీవుండై
న నతనితోడ నాశారదయు ననుగమనంబు గావించె నదనంతరం బయ్యిరు
వురుదివ్యదేహములు ధరియించి విమానారూఢులై శివలోకమునకుంజని సు
ఖముననుండిరని చెప్పి సూతుండమ్మునీంద్రులకిట్లనియె,

చ॥ యతివరులార భక్తి వినయంబులు మీఱను మామహేశ్వర
వ్రతకథ యెవ్వరేనియును వ్రాసిన విన్న బఠించినం తసం
తతబహుపుత్రపౌత్రధనధాన్యచిరాయురుపేతులైవిని
గతభయశోకమైన గరకంఠసమీపముగాంతురెప్పుడున్.

## రుద్రాక్షమహాత్వము.

ఉ॥ అక్షయభోగదాయక మఘాపహరంబు శుభప్రదంబు ఫా
లాక్షమనఃప్రియంబు సకలద్విజబృందనిషేవణార్హము
న్మోక్షఫలప్రదంబును సముజ్జ్వలగాత్రపవిత్రమైనరు

ద్రాక్షమహత్త్వమెన్నెదను దాపసులార వినుండు వేడ్కతోన్.

క॥ రుద్రాక్షవిభూషితులగు। భద్రాత్ములు నిష్కళంకభాగ్యాన్వితులై
యద్రిసుతావిభుకృపనిగు। పద్రవులై యుందు రెపుడు ప్రఖ్యలు నుతింపన్.

గీ॥ భక్తిరహితుఁడైన భక్తియుక్తుండైన। నిర్మలాత్ముఁడైన నీచుఁడైన
భద్రఫలదమైన రుద్రాక్షము ధరించి। పాపచయము వలల బాయు నరుడు.

సీ॥ వేయు రుద్రాక్షముల్ కాయంబున ధరింప బ్రణమిలుచుందురు దేవవ్రజంబు
పదియారు పదియారు బాహుయుగ్మమునందు శిఖయందు రుద్రాక్ష
మొకటి జేర్చి। కరమున నరువదీ కరములబంగ్రొండు నొక్కటొక్కటి గర్ణ
యుగమునందు। వతులితాష్టోత్తరశతము వక్షమునందు ధరియించె నేని
శంకరుని పోల్కి। బూజితుండగు మనుజుండు దేజమలర। గనకముక్తాప్రి
వాళార్క కలితమైన। విమలరుద్రాక్షసరము కంఠమున దాల్చి। నరుడు ప్ర
త్యక్షశివుడన ధరణి వెలయు.

సీ॥ మంత్రంబు రుద్రాక్షమాలికగణియింప జపమొక్కటియునంతసౌఖ్యమొ
సగు। దలనురుద్రాక్షంబు గూర్చి మజ్జనమాడ సమకూరు జాహ్నవీస్నానఫ
లము। రుద్రాక్షధారిమూర్త్యని జెందవఘములు కనుల బాంధవుని చీకట్లక
రణి। రుద్రాక్షధరుడు దరిద్రుఁడైనను మహాసామ్రాజ్యయోగనిశ్చలత జెం
దు। రుద్రరూపమైన రుద్రాక్షమును విమ। లాంబుబిందు సేచనంబుదక్క। పు
ష్పగంధములను పూజించిరేనియు। శివసమర్చనంబు సేసినటుల.

క॥ ఏకత్రిపంచసప్తన। వైకాదశబహుముఖముల నెసగుచునుండుం
శ్రీకరరుద్రాక్షంబులు। శ్రీకంఠమయంబులగుట సిద్ధంబరయన్.

క॥ ఇందులకొక యితిహాసం। బిందుకళాధరహితం బభీష్టప్రదమా
నందకరంబగు నదిమీ। సందేహము వాయ వినుడు సన్మునులారా,

సీ॥ శ్రీసింధుమేఖలాసీమంతరత్నమై దీపించు కాశ్మీరదేశమునను
భద్రసేనుండను పార్థివోత్తముడుండు, సకలప్రజాను రంజనకరుండు
అమ్మహీవిభునకు నాత్మజుండుదయించె తరణితేజుండు సుధర్ముడనగ
మఱియు నా రాజు సుమంత్రికి నందనుండొకడు గలండు దారకుఁడసంగ
వారలిరువురు బాల్యభావమున జేసి। శయనపానాన్నభోజనసమయము
లను। శాస్త్రపఠనాది విద్యాప్రసంగములను। జోడువాయక నుందురు
వేడుకలర.

మ॥ రణదుద్యన్మణిదీప్యమానకనక గ్రైవేయకోటీరకం

కణహారాంగదనూపురాదుల నలంకారంబుగావించిరన్
క్షణమాత్రంబునఁబాయఁద్రోచిరదు వేడ్కన్మీఱరుద్రాక్షభూ
షణముల్దాల్తురువారలిర్వురుమహోత్సాహంబు దీపింపఁగన్,
క॥ అక్షీణకృపాకలితక। టాక్షములదదీయజనకు లనురాగమునన్
శిక్షించినవిడువకరు ద్రాక్షలతతుల్దాల్తు రెప్పుడు దన్మాణవకుల్,

పరాశరుండు భద్రసేనుసభకువచ్చుట,

సీ॥ అంతగొన్నిదినంబులకరుగుదెంచె। ముదముదోఁపఁబరాశరమునివరుండు
భద్రమతిభద్రసేనభూపాలుసభకు। వాసవునిజేరగురుఁడువిచ్చేసినట్లు.
క॥ ఎదురేఁగిమ్రొక్కిభూపతి। ముదమునసర్ఘ్యాదివిధులమునిసుత్రామున్
సదమలమతిబూజించెను। మృదుతరగంభీరమధురమితవచనుండై.
గీ॥ ఇట్లుపూజించియమ్మానవేశ్వరుండు। విమలమణిమయకనకపీఠమున
మునిచి। కుశలసంపన్నమొనరించి కొన్నివార్తఁ। లడిగిప్రస్తావమునమౌ
నికనియెబ్రీతి.

వ॥ మునీంద్రా మదీయనందనుండైన సుధర్ముండు నస్మత్ప్రధానికుమారుండయిన తారకుండును వీరలిరువురుబాలకులు మణిమయాభరణంబులువిసర్జించి రుద్రాక్షభూషణాలంకృత శరీరులైయుండుదురు వీరలిట్లుండుటకెద్దిహేతువు సర్వజ్ఞులు త్రికాలజ్ఞులునైన మీరలీయర్థంబు సవిస్తరముగా మాకుందెలియ నానతీయవలయుననియడిగిన భద్రసేనభూపాలునకు బరాశరమహామునీంద్రుండిట్లనియె.

—* పరాశరుండు సుధర్మ తారకుల వృత్తాంతంబుదెలిపెడుకథ. *—

క॥ జననాథవినుభవన్నం। దనవరయుష్మత్ప్రధాన తనయులగుణముల్
ఘనచరితంబుబుదెలియఁగ। వినుపించెదవీరిపూర్వవృత్తాంతంబుల్,
క॥ నందిగ్రామంబనుపుర। మందమహానందుకోసలావనిసతతం
బంగుండునొక్కఁడుతెమనో। నందినియనుహారవనిత నవయౌవనయై.
సీ॥ చతురశ్వయానముల్చామరఛత్రముల్బాసురతరములౌ పాదుకలును
లాలితామాల్యదుకూలాంబరంబులు దవనీయపర్యంకతల్పములును
చిత్రమాల్యములుదాసీదాసజనములు గోమహిష్యాదికసోమములును

కర్పూరమృగమదగంధలేపనములు మణికాంచనవిరాజమానగృహములు
భూషణంబులు మృష్టాన్నభోజనంబు । నప్రమేయధనంబు ధాన్యాదికము
లు । గలిగి పరిపూర్ణభోగభాగ్యముల వెలయు । శంబరాంతకఘోటి వే
శ్యావధూటి,

మ॥ శివనామ స్తవముల్ శివార్చనముల్ శ్రీకంఠసంసేవయు
న్శివభక్తాంఘ్రిసరోజవందనములు న్శీలంబు ధర్మంబు స
త్యవచోరక్తియు విప్రభక్తియును సౌహార్దంబు భోగింగల్గియ
య్యువతీరత్నము కామచారిణియునై యుండుఁ బ్రమోదంబునన్,

క॥ తలపాడవు ధనమొసంగిన । బలుగాకులతోడ మధ్య పాయులతోడం
గులహీనులతోడ నురతి । సలుపదు తద్వారకాంత స్వప్నమునందున్,

కుక్కుటకథనము.

క॥ అక్కామిని క్రీడార్థము । మక్కువతో బెనిచె నొక్క మర్కటవరముం
గుక్కుటమును దద్విలయుం । బక్కజముగ నింతి మోలనాడుచునుండున్

గీ॥ వానరమునకు రుద్రాక్షవలయహార । కంకణాంగదముద్రికా కర్ణకుండ
లాద్యలంకారములొసంగి యబలయొకటి । చూళికను గట్టె నలతామ్ర
చూడమునకు,

చ॥ అనిశము తద్విలాసవతి యాప్తులు గోర్వగ నాట్యమంటపం
బునకరుదెంచి వ్యారవము ల్చెలగన్నటియింపుచుండగా
గనుఁగొని యభ్యసించి కుతుకంబలరంగ మదీయగీతన
ర్తనములు సల్పుచుండుదురు దారును వానరతామ్రచూడముల్.

వ॥ ఇవ్విధమున నవ్వారాంగనారత్నం బనేకవిధముల క్రీడింపు
చు నభీష్టభోగంబు లనుభవింపుచుండునంతట గొన్నిదినములకు భూతి త్రి
పుండ్ర రుద్రాక్ష మాలికాధారణుండును జటిలుండును ప్రకోష్టభాగ ప్రదీ
పితమణికంకణుండును మహాధనికుండును శివవ్రతుండును నగు నొక్క వై
శ్యుండు రంభాసమాంగము ంబునకుం జనుదెంచు నలకూబరువిధమున దద్గృ
హమునకు వచ్చినం గని యతని నర్ఘ్యపాద్యాది సత్కారముల సంతుష్టు
గావించి సాదరముగా బీఠమున గూర్చుండ నియమించి సరసానులాపములం
గొంత ప్రొద్దుపుచ్చి పిండియు బరిహాసము దోప నవ్వారకామిని యిట్లనియె,

వైశ్యా వైశ్య సంవాదము,

క॥ శంకరుని భుజవు భూషా । లంకృత దేహుండవు భద్ర లక్షణుడవు నా

మాంకంబుగముం జేతను। గంకణముధరింపనేమి కారణమధిపా.

కం॥ నీకేటికి వైశ్యోత్తమ। యీకంకణరాజమిమ్ము హితమతి వెలయన్
నాకభిమతమై యున్నది। నీకున్ ధరియింతు లోకవిఖ్యాతముగన్,

చ॥ అనవిని వైశ్యుడిట్లనియె నంబుజలోచన నాదు కంకణం
బనుపమరత్నసంయుత మనర్ఘ్యము గావున దీనిమూల్యమెం
తనివచియింపగాదగు మహాధనకోటిశతంబులిచ్చినీ
మనమలరంధరింపుమిక మచ్చికతోడుత నీకొసంగెదన్,

మ॥ అనిన న్వారవధూటి యిట్లనియె వైశ్యాధీశ మీబోంట్లకుం
జను నే వేశ్యలకిచ్చి మూలమడుగన్ సంభోగవాంఛారతిన్
ధనరత్నాభరణాదులిచ్చుటరుదే ధన్యుండవీవట్లుగా
వున నీకంకణమిచ్చి చిత్తమలరన్ భోగింపుమత్యాదృతిన్,

వ॥ అనినవిని వైశ్యుడిట్లనియె,

చ॥ వినుహరిణాక్షి యిద్ధరను వేడుకకున్వెల లేదుగావున
న్ననుగ్గు దెరత్నకంకణము కోరికి నిచ్చెదనైన దీనికిన్
దినములసంఖ్య దెల్పుము మదీయమనోరథసిద్ధికై యన
న్వనికలకంఠి పల్కె పృథిస్పృశు జూచి గభీరభాషలన్,

గీ॥ యామినీత్రయపర్యంతమాత్మనాథ। నాదు దేహంబు భవదదీనంబాన త్రి
సత్యమీపలుకు దీనికి సాక్షులర్క। చంద్రులని చాటి చెప్పె నా చంద్రవదన,

కం॥ విహితక్రియవర్తింతును। సహధర్మిణి నగుదునంచు సమ్మతముగన
మ్మహిళారత్నము వైశ్యుని। మహితోరస్థలము ముట్టి మనుతదలిర్పన్;

సీ॥ అప్పుడు వల్లవుండయిన వైశ్యాగ్రణి కాంతకు రత్నకంకణమొసంగి
మఱియును దానొక్క మణిమయలింగంబు నతిగోప్యముగ దాచుమనుచు
నిచ్చె। నెప్పుడు భిన్నమౌనిమ్మహాలింగంబు నప్పుడు విడుతు ప్రాణానిల
ములు। వనివచించిన నట్లయ్యగునంచు నాట్యమంటపమున నొక్క చోట దా
చివచ్చి। యాలయంబున కేగి స్నానపాన। ములను బరితుష్టి బొంది ని
ర్మలను వర్ణ। తల్పముల వైశ్యవిటుడును దానుగూడి। పంచశరకేళి నటు
పవ్వళించియుండె,

కం॥ ఈరీతినిశయు సంపగ। నారేయిన హేతుకముగ నగ్నిజ్వాలా
ఘోరంబై యలనాట్యా। గారము సందగ్ధమయ్యె గర్త్యానుగతిన్.

గీ॥ అంతవారకాంతయచ్చటికేతెంచి, ఛిత్తిసాధ్వసంబుఁజెందియున్న
కీసకుక్కుటములపాశంబులూడ్చిన, బంధముక్తిదనరఁబరచెనవియు.

సీ॥ స్తంభంబుతోఁడనిర్దగ్ధమైశకలీకృతంబైనరత్నలింగంబుగాంచి
వైశ్యుండువేశ్యయువ్యథజెందిరప్పుడయ్యశివకునాతఁడిట్లనుచుబలికె
నందనవినుశివలింగంబునభిన్నమైయుండజీవించుటవ్యర్థమగునె
కావుననీదుకింకరులనియోగించిచితిసేయఁబంపుముసిద్ధముగను
నిప్పుడఖిలామరులునుబ్రహ్మేంద్రవిష్ణు, లాదిగావచ్చివలవదటన్నవినక
సభవుమదినిల్చిదహనంబునందుజొచ్చి, ఇవుడప్రాణపరిత్యాగమాచరింతు.

వ॥ ఇట్లుదృఢనిశ్చయుండైయున్నయతనియభిప్రాయంబెఱింగి యవ్వేశ్యయు బురబాహ్యప్రదేశంబునజితిగావించినన వైశ్యుండుసూర్యోదయానంతరంబునఁగాల్యకరణీయంబులునిర్వర్తించి నచ్చటికింజనుదెంచి శంకరపదధ్యానంబొనరింపుచుఁ బ్రజ్వలితాగ్నికి బ్రదక్షిణత్రయంబొనరించి సకలజనంబులుకినుంగొనుచునుండ నందుబ్రవేశించెనంతనవ్వనితయుదన్మరణంబులకుబాష్పపూరితలోచనయైనిర్వేదించి నిర్మలంబయినధర్మంబుమనంబునవిచారించితానునవ్వైశ్యునితోడననుగమనంబుజేయుదునని నిశ్చయించినిజబంధుజనంబులనవలోకించి యిట్లనియె.

గీ॥ ఇతనిచేరత్నకంకణమేగ్రహించు, సమయమునసూర్యచంద్రాదికసాక్షికముగ, బాసయిచ్చితినేనీకుభార్యనగుదు, మూఁడహోరాత్రములటంచుముదితలార.

క॥ కావునదైవవశంబున, నీవైశ్యుఁడుమృతినిబొందెనిపుడట్టులనీ
పావకముఖమునసేనును, నావల్లభుతోడఁగూడనరిగెదననినన్.

వ॥ అపుడువారలిట్లనిరి.

మ॥ తగునేవారవధూటికిన్వ్రతులతో దానహ్నిసొత్తైరగా
నగరేతోడికులాంగనామణులు విన్నంబూర్వమేదైనని.
జగతిబెద్దలుచెప్పగావినముసీచారిత్రసత్యాద్భుతం
బగునోహోరాయిఁకేఁజాలునెక్కడిదివేశ్యాస్త్రీలకున్సత్యముల్.

మ॥ విటులన్నచ్చికచేసిమైత్రిమెఱయున్విత్తంబులార్జించుటో
ఘుటికాసిద్ధియుమంత్రసిద్ధియును రక్తుల్మిసాధించుటో
స్ఫుటవీణాదికహృద్యవాద్యములనేపొద్దున్విచారించుటో
చటులజ్వాలకృశానునందుజొర వేశ్యాస్త్రీలకున్ధర్మమే.

క॥ అనిపలికినబాంధవులం, గన్నుఁగొనియక్కాంతయునియోఁగలలో నైనం
జనునే బొంకులుపలుకఁగఁ, దనువులునర్థములునిరియుఁదగనిత్యములే.
గీ॥ సత్యభాషణమిహపరసాధకంబు, సత్యవాక్యంబుధర్మాంబుజయకిరంబు
సత్యమునసర్వశుభములుసంఘటిల్లు, గానసత్యంబుజనులకుఁగలుగవలయు.
క॥ రవిపడమటనుదయించిన, గువలయుబంధుడుమహోష్ణగుణుడై యున్న
న్భువిపైఁదారలుడుల్లిన, బ్రవిమలసత్యోక్తివిడువ భామినులారా.

వ॥ అని యిట్లు దృఢనిశ్చయంబుగాబలికి బాంధవ జనములనొడంబఱిచి యవ్వారకామిని యాక్షణమున మంగళస్నానముగావించి జాంబూపదాంబర యుగ్మధారిణియై హరిద్రాంజనసిందూరకాదులు ధరియించి పురంబునంగల బ్రాహ్మణోత్తములరావించి తనగృహమునంగల ధనకనకవాహనంబులును నమూల్యకాంచన మణిమయాభరణములు ననేకగోమహిషశిబికాసన శయ్యాప్రముఖ సర్వవస్తువులును వారల్కుసమర్పించి పరమేశ్వరధ్యానంబుగావింపుచు హుతాశనునకు ద్రిపారముగాఁబ్రదక్షిణనమస్కారంబులాచరించి భూసురోత్తములకుం బ్రణమిల్లి పౌరజానపద వర్గంబులాబాలవృద్ధంబుగానిరీక్షింపుచుండ ముకుళీకృతకరకమలయైదహనంబునంబ్రవేశించుసమయంబున.

మనోరంజనికి సాంబమూర్తి ప్రత్యక్షంబగుట.

మ. ధవళాగుండుశశాంకశేఖరుడు భక్తత్రాణపారీణుఁడిం
ద్రవిరంచ్యాదులుచుట్టుగొల్వవృషభోద్యద్వాహనారూఢుఁడై
భువియున్నింగియుఁదెలుగుచుండగిరిరాట్పుత్రీసమేతంబుగా
శివుడేతెంచికరంబుబట్టితిగిచెం శీఘ్రింబె వారాంగనన్, అంత.
శా॥ ఆవేశ్యాంగనఫాలలోచను శశాంకాదిత్యకోటిప్రభున్
దేవస్త్రీస్తవనీయపాదకమలుం దేదీప్యమానాంగునిం
భావాతీతచతుర్గాంచివిలసద్భక్తిప్రణామంబులన్
సేవల్సేయుచునుండెబీతయుష్ఠేచుం జిత్తంబురంజిల్లగన్.
సీ॥ అంతనాపరమేశుడయ్యింతిఁగన్గొని పలికెగారుణ్యార్ద్రభావమునను
నీదుధర్మమునునిర్మలజ్ఞానంబు సత్యంబుదృఢభక్తిసౌష్ఠవంబు
శీలంబుదగబరీక్షించుటకై యేను వైశ్యరూపముబూనివచ్చితబల
మంటపప్రాహ్ణుబుమణిలింగభిన్నంబు నింతయునామాయ యెంచిచూడ
నిన్ను మెచ్చితిగోరుమునీకువలయు, నట్టివరములొసంగెద నాదరమున

నాయురారోగ్యసౌఖ్యాదికముల, నవిఘ్నహారుబూచిపలికెనయ్యంబుజాక్షి.
గీ॥ దేవతావకపదయుగసేవదక్క, నన్యవరమొల్లమత్ త్రిలోకాధిపత్య
మైననటుగానబంధుమిత్రపుత్రులకును, ధనకుంగైవల్యమొసగుని స్తంద్రతే
చ॥ అనవినియమ్మహాత్ముడు దయారసముప్పతిలంగబల్కెనో (జ.
వనజదళాక్షిబంధుపరివారయుతంబుగదివ్యపుష్పకం
బునవసియింపుమన్నవిరిబోణియునట్లయొనర్చి వేడుకన్
జనిపరమేశలోకమున సంతసమందుచునుండెనంతటన్.
క॥ జననాథడగ్గమంటప, మునునుండక వెడలిదూరముగనరిగినయ
వ్వనచరమునీలనూజుడు, దనరగగుత్కూటముమంత్రితేనయుండ వ్యేన్.
క॥ అరయగనిబాలకులకు, మురువుగదమపూర్వజన్మమునదుదాత్రిషా
భరణములుదాల్చికతమున హారుకృపనుత్తమకులోదయముగల్గెనృపా.
వ॥ అనియివ్విధమున దెలియబలికిన సమ్మృతోపమానములగుప
రాశరమహామునీంద్రు వచనములాకర్ణించి సంతుష్టహృదయుండై భ
ద్రసేనమహీనాథుం డమ్మహాత్మునితో వెండియునిట్లనియె,
క॥ మునినాథభవద్దర్శన, మునసజ్ఞానంబుపాసిముక్తిలభించె
న్మనసమలరగసత్సంగతి, జనవితతికిగామధేనుసదృశముగాదే.
క॥ అటుగావుననేకనో, కటియుడిగెదనుత్కూమారుకథతెలియుటకే
విటమీదనితనియాయుకి, పటుతరకీర్తిప్రతాపబలములుచెపుమా.
వ. అనియడిగిననారాజునకు వసిష్ఠపౌత్రుండిట్లనియె.
గీ॥ వాద్యమయినపలుకుపచియింపగాదగు, బలుకదగనిపలుకుపలుకగూడ
దెంతధీరులైనసంతాపమందుదు, రట్లుగాననిక్కమాడజనదు.
క॥ అయిననునిష్కపటంబగు మానసమునననడిగెదీవుమనుజేంద్రభవ
త్సూనునివార్తయథాస్థితి, యేనువచించెదమదీయహితుడవుగానన్
క॥ నరవరనీనందనునకు, బరమాయుర్వత్సరములుపండ్రెండగుమం
దరగానష్టమదినమున, మరణముపాపించునీకుమారునకనఘా.
క॥ అనినిశ్చయముగబలికిన, మునివరుముఖకర్ణశూలముగనదోపగనా
జనపతిభీతాత్ముడై, వినిశోకాక్రాంతుడగుచు వివశుండయ్యెన్,
గీ॥ అంతనామునీంద్రుడత్యంతకృపతోడ, నానరేంద్రచంద్రునాదరించి
వత్సభయముజెందవలవదువినుమింక, హితమ్మృదూక్తులిప్పు డేవచింతు,
క॥ నేయేటికిశ్రీరుద్రా, ధ్యాయజపస్నానములయథావిధిసలుపం

బాయకనీసుతునకుదీ, ర్ఘాయురారోగ్యంబుగల్గునవనీనాథా.

వ॥ అని చెప్పినయమ్మహామునీంద్రునకు నరనాథుండిట్లనియె.

క॥ శ్రీరుద్రాధ్యాయజపం, బెరీతినొనర్పవలయునెవ్వరుదైవం
బారయ్యదత్ఫలమెయ్యది, యాహాధిక దెలియబల్కుమాదరమొదవన్

వ॥ అనియడిగిన రాజునకు మునీంద్రుండిట్లనియె.

పరాశరుండు భద్రసేనమహారాజునకు రుద్రాధ్యాయ
ప్రభావంబెఱింగించుట.

సీ॥ ఆదికాలంబుననభవుడొక్కడుదక్క నొగిజగంబులులేకయుండునంత
నజుడవ్యయుడుసచ్చిదానందమయమూర్తి యాద్యుడుశంకరుం డైనశివుడు
తనరజోగుణమునధాతనుసృజించె సృష్టికార్యంబెల్ల జేయుటకును
వేదంబులనొసలగి వేదార్థసారమయి యొసగురుద్రాధ్యాయమిచ్చెనపుడు
అమ్మహాధ్యాయమునుబూర్వులైనములు, భృగుమరీచ్యత్రిముఖులుసం
ప్రీతిదోప, నభ్యసించిరివారలయనుమతమున, సంగ్రహించిరిభువిలోని
సకలబుధులు.

మ॥ ధరణీనాథతదీయశిష్యసుతసంతానోపదేశంబులన్
ధరణింగల్గినమానవోత్తములు రుద్రాధ్యాయపాఠంబునం
దురితోచ్చాటనదక్షులైమటియుని దృష్టాత్ములైయుండగా
నరకావాసముశూన్యమయినంగనికీనాశుండు దైన్యంబునన్.

యముండు బ్రహ్మనభకుబోవుట.

క॥ ఆనళినజుసన్నిధికిని, భానునుతుండరిగిభక్తి బ్రణమిలుచుదద
న్మానమునంగృపదోపంగ, దీనోక్తులంబలికెనిట్లుదివిజులువినంగన్.

సీ॥ ఓపద్మగర్భ నేనొకవార్తవినుపింతు నదియథార్థంబుమహాద్భుతంబు
నరులురుద్రాధ్యాయనిరతులై యనిశంబు విగతదోషులును బవిత్రచరిత
లగుచుదీర్ఘాయుష్కులైసుఖంబుననుండి కడపటశంకరుకరుణచేత
సాలోక్యసారూప్యసామీప్యసాయుజ్య ముక్తులగాంతురుముదమువెలయ
నస్మదీయలోకమంతయుశూన్యమయ్యె, కాంతరహితమగుచు గానబడియె
నిప్పుడ్రియోజనతనునేనెట్లువసియింతు, దీనికొకయుపాయ మానతిమ్ము

క॥ చిత్రుడ్రుజిత్రగుప్తుడు, పత్రంబులుగట్టిమూలబడవైచిరిప
చ్చిత్రంబుగమద్భృత్యులు, సత్రవులైయుందురాత్మసదనములందున్.

సీ॥ బ్రహ్మఘ్నులునుసురాపాయులుకాంచన తస్కరులవ్వనగృహ దాహకు

లును। ధర్మహీనులుగృతఘ్నులుపుష్పిణీగమనులువిశ్వాసఘాతకులును
కుటిలవంచకఖలక్రూరపాతకులును వేదాన్నకన్యకావిక్రయులును
హరిహరద్వేషులునాత్మకర్మత్యాగు లత్యహంకారాత్ములాదినైన
జనులునిరతంబుమత్పురంబునకువచ్చి। యుండుదురుకోటిసంఖ్యలనుత్క
టముగ। నట్టిపురమునకిపుడొక్కఁడయిన జేర। డేమనుచువిన్నవింతునే
నోమహాత్మ.

వ॥ అనివిన్నవించిన సమవర్తికి బరమేష్ఠియిట్లనియె.

మ॥ అదుదయిపోల్తురవిద్యకుందుహితలై యశ్రద్ధయున్మందతా
కరదుర్మేధయుపీరలిర్వురుదగన్ ద్బ్రాలోకముంజేరి యా
నరసంఘంబులచిత్తముల్చలన మందంజేతురట్లయినయు
న్నరకస్థానముపూర్ణమై వెలయు సంతాపంబునీకేటికిన్.

క॥ అనిపలికికమలగర్భుం। డినసందనువీడుకొలిపిహితముదలిర్ప
న్మనమలరగనయ్యిరువుర। కనుమతిగావించిపనిచె నవనీస్థలికిన్.

గీ॥ అట్లుగాననరులకశ్రద్ధతోఁ జేయు। నిఖిలగార్యములునునిష్ఫలములు
శ్రద్ధతోనొనర్చుజపతపఃపూజాది। సకలధర్మచయముసత్ఫలంబు.

క॥ ఇదిముఖ్యంబగుమంత్రం। బిదిపరమంబయినతపమునిదిసర్వసుఖా
స్పదమిదియెముక్తిసాధన। మిదిబహుపాతకహరంబు నెల్లజనులకున్.

అట్లుగావున.

శా॥ రుద్రాధ్యాయపరాయణుండు ఫణిహారున్ సచ్చిదాకారునిన్
ద్రున్నద్యుదకాభిషిక్తునిగని దోషస్థితిం జేసిసి
ర్నిద్రప్రజ్ఞతదర్థంబుమజ్జనముదా నిత్యంబుగావింపగా
భద్రారోగ్యచిరాయురున్నతులు సంభావించునెల్లప్పుడున్.

అనియానతిచ్చి వెండియునిట్లనియె.

చ॥ అనఘులుశాంతమానసులు నాగమవేదులుసంశితవ్రతుల్
ఘనతరశైవసూక్తముల ఖంచితవృత్తినలుంగునట్టిస
న్మనులుజపంబుచేసిన నమోఘుల్లదీయ తపోవభూతిచే
జనవరసీతనూభవుడ జన్మశుభంబులుపొందియుండెదున్.

గీ॥ ఇట్లునియమించినట్టిమునీశ్వరునకు। నమ్మహీపతివందనమాచరించి। యు
మ్మహాకార్యమంతయుహితముమెఱయ। నిచటమీరుండితగనిర్వహింపవలను

మ॥ అనిప్రార్థించినసమ్మతించికృపతో నాశక్తిపుత్రుండుస

న్మునిసంఘంబులబిల్వబంచితగధా నున్వారలంగూడిపెం
పునబుణ్యధురనప్రయుక్తకటి కంబున్నిల్పిరుద్రాగమం
బునసంసిస్తుతిజేసిరాన్నృపనుతుఁ బూర్ణప్రభావస్థితిన్.

వ॥ ఇవ్విధమున నారాజనందనుండు మహామును లభిషేచనము గావింపుచుండునంత సప్తమదినమునందలియుగనుంగొనుచుండ మూర్ఛాగతుండై మహామునీంద్రరక్షితుండుగావున గ్రమ్మఱగొంతప్రొద్దునకుం దెలిసి వారలంగనుంగొని యిట్లనియె మహాత్ములారా వినుండు దీర్ఘదంష్ట్రిండునుభయానకుండును దండహస్తుండును నైన యొక్క మహాపురుషుండువచ్చి పాశబద్ధుంజేసి నన్నుగొనిపోవుచుండునంత నతండు మహాబలపరాక్రమవంతులైన పురుషులచేతబద్ధుండై దూరంబుగాజనినవిధంబునం గానంబడియె నేనును భవత్కటాక్షప్రభావంబున లబ్ధజీవుండనైతినని విన్నవించినముదంబంది యమ్మహామును లన్నరేంద్రనందనుంగటాక్షించి యనేకాశీర్వచనంబులనభినందించిరి యాభూపాలుండును నిశ్చయుండై యుండెనంత.

శా॥ ఆరాజేంద్రుడుసంప్రహృష్టహృదయుండై భూసురేంద్రాళికిన్
భూరిప్రాభవమొప్పదక్షిణలు తాంబూలంబులున్ హేమవా
సోరత్నాదులొసంగిబాంధవవయస్యోపేతుడయి షడ్రసా
హారంబుల్భుజియించియుండెగొలువై యాస్థానమధ్యంబునన్,

భద్రసేనుసభకు నారదమహామునివచ్చుట.

ఉ॥ పారదశారదాభ్రహిమ భానుసుధాఘనపాండురాజసా
కారుడుపాకవాసన ముఖత్రిదశస్తుతసచ్చరిత్రుడు
న్వారిజగర్భనందనుడవార్యమహామహిమానుభావుడా
నారదమౌనివచ్చె నటనంబులుసల్పుచు వీణమీటుచున్.

గీ॥ ఇట్లువిచ్చేయుమునిపతికెదురువచ్చి। యర్ఘ్యపాద్యాదిసత్కృతులాచరించి।విమలకాంచనపీఠోపవిష్ణుజేసి। పలికెనరపాలుడంజలీబద్ధుడగుచు.

ఉ॥ మీరుమహాతపోధనులు బ్రహ్మసమానులు సర్వలోకసం
చారులుపుణ్యమూర్తులు నిజంబుగనద్భుతమైనవార్త లే
మారసిచూచివచ్చితిరొ యంతయునాకెఱిగింపుమన్నయా
నారదమౌనిపల్కెనరనాథునిజూచివిచిత్రవైఖరిన్.

సీ॥ మునిపుంగవులునీవువినుడుభూపాలక యొకవార్తవినుపింతునుల్లమలర
భవదాత్మజునిగతప్రాణునిగావింప దలచిమృత్యువుతోడ దండధరుడు

చనఁదెంచియుండనాసమయంబున శివుండు దెలిసి కోపాగ్ని ప్రదీప్తుఁడగుచు దనపుత్త్రు వీరభద్రుని బంపనాతండు ప్రమథయుక్తుఁడగుచు శీఘ్రమున వచ్చి త్వత్సకాలంబ చిత్రగుప్తుఁ గృతాంతుఁబట్టి, యాక్షణంబున ఫెడకేలనంటఁగట్టి ముష్టినిహతులనొప్పించి యష్టమూర్తికి, సభకు రమ్మని యాజ్ఞాపనిశ్చింతుండగుచు. వీరభద్రయమవివాదము,

మత్తకోకిల. అప్పుడర్కతనూజుఁడంతయు నుబ్బురంబుగ సాధ్వసం
బుప్పతిల్లఁగ మేనుగంపము నొందఁగా బ్రణమిల్లి మా
యప్పయేమిటికింతకోప మహీనవిక్రమశీలనా
తప్పుసైఁచుము వీరభద్రకృతాపరాధుఁడ నెంతయున్.

మత్తకోకిల. ఈనరేంద్రకుమారకుండిపు డెన్నఁగాఁగతజీవితుం
డై నవాఁడటు గాన మృత్యుసహాయతం జనుదెంచితిం
గాని నేరము లేదు నన్నిటు గాసి సేయఁగ నేల యో
దీనరక్షక సోమనందన దేవదేవజగత్పతీ.

క॥ అనివేఁడిన రవినందను, గనుగొని హారతనయుఁడని యొగడు వడి మాన్యుం
డనఘాత్ముఁడు శతశతహా, మనుజీవితుఁడితని దున్మింపనర్హంబగునే.

గీ॥ నీకు సంశయమైన నో నీరజాప్త, తనయ యమి చిత్రగుప్తు రాబను పుమిటకు
నితఁడు నిజముగఁ బదివేలయేండ్లు బ్రదుకు, నూత్నాభిషేచనాహార్థుఁడగుట.

క॥ అనిన విని చిత్రగుప్తుని, నినతనయుఁడు పిలువనంపి హితమతి నడుగ
న్వాని యతఁడు సెప్పించెను హా, యనములుపది రెండునితని కాయువటంచున్

వ॥ అని విన్నవించిన చిత్రగుప్తుని వచనంబులాకర్ణించి యవ్వీరభద్రుండు కృతాంతునింగనుంగొని యీరాజకుమారుండు వర్షాయుత ప్రమాణజీవితుండు నీవిందునకు సందేహింపవలదు యీయర్థంబు నీమనంబున దృఢంబుగా నిశ్చయించి బ్రహ్మ యదశసహస్రవర్ష ప్రమాణజీవితుంగా లిఖియింపుమని యానతిచ్చిన వల్లెయని యమ్మహాదేవు వాక్యంబులకు సమ్మతించి మహాభీతుండయి యాశమనుండన్నరేంద్రనందను మృత్యుబంధంబువలన బావితదాజ్ఞాప్రకారంబున లిఖియింపఁజేసె తాను వీరభద్రుచేత బంధముక్తుండయి మృత్యుకింకరసమేతుండుగా నిజలోకంబునకుం జనియె వీరభద్రుండును బ్రమథగణపరివృతుండయి తనలోకంబునకరిగె నేను నీవృత్తాంతంబరయుం దెలిసి మీ సమీపంబునకు వచ్చితినని పలికి వెండియు నారదుండిట్లనియె.

క॥ కదనమున వైరివీరుల, మదమణఁచి భవత్సుతుండు మహినేలుచుఁదా

బదివేలేండ్లు వసించును, ముదమున నని చెప్పి చనియె మునివరుడంతన్.

క॥ ఈరుద్రాక్షమహత్వము, ధీరమతిన్ విన్న జనులు దీర్ఘాయుష్మ
త్త్వారోగ్యయుతులయి, ధారుణిఁ బరిఢవిల్లుదురు సదాశివుకరుణన్.

వ॥ ఇవ్విధమున నారదమహామునీంద్రుండరిగినఁ దదనంతరమున బరాశరాదిమహర్షులు తమతమయాశ్రమములకుంజనిరి కాశ్మీరనాథుండగు భద్రసేనభూపాలుండు శ్రీరుద్రాక్షయ ప్రభావంబున నిర్మూలితకల్మషుండై నిజపుత్రసమేతముగా రాజ్యభోగములనుభవించుచు సుఖముననుండె నని చెప్పిన శౌనకాదిమహామునులు పరమహర్షరసావేశపులకీకృతశరీరులై సూతుం బ్రశంసించి యిట్లనిరి.

క॥ భూతేశభక్తిపరులకు, ఖ్యాతిగ గైవల్యమొదవు నజ్ఞానమహా
పాతకసింధునిమగ్నుల, కేతెఱగున ముక్తిగలుగు నెఱిఁగింపఁగదే.

—* పురాణశ్రవణమాహాత్మ్యము. *—

వ॥ అనియడిగిన నమ్మహామునీంద్రులకు సూతుండిట్లనియె.

గీ॥ వేదబాహ్యులకును విటబంధులకును, బుద్ధిహీనులకును పుణ్యులకును
శిష్టసేవ్యమైన శివకథాశ్రవణంబు, ముక్తి నొసఁగు మౌనిముఖ్యులారా.

క॥ నరులెవ్వరైన నిద్ధర, బురహరుచరితంబు భక్తిపూర్వకముగ సా
దరమొప్ప నాలకించిన, నరయఁగ శ్రీరుద్రతుల్యులగుదురు వారల్.

క॥ అవిరతముగ శైవకథా, శ్రవణంబొనరింపశక్తి చాలకయున్న
న్నవినొకముహూర్తమైనను వివరముగ దదర్థమైన వినఁగావలయున్.

గీ॥ సకలతీర్థములను సకలయజ్ఞంబుల సకలదానములను జపతపముల
గలుగు సుకృతమొదవు క్షణమాత్రమభవుని కథల వినిన మనుజగణములకును

క॥ కలియుగమున మానవులకు దలపఁగ నీశ్వరపురాణతత్త్వశ్రవణం
బులు దక్కనొండు ధర్మము గలదే కైవల్యమొసఁగఁగ ఋషములార్.

చ॥ అలసుధఁ ద్రావి యమర్త్యుఁడ జరామరభావము జెందు నొక్కఁడే
సలలితశైవకీర్తనము శంభుకథాశ్రవణంబులన్విని
శ్చలతనొనర్చు మానవుని సంతతికిం దనకుం దలంపగా
గలుగు సమస్తసౌఖ్యముల ఖండితపీతజరామరత్వమున్.

సీ॥ దీనుండొ నను బాలకుండై నవయోవృద్ధుడైన నభవుపురాణ
జ్ఞానంబుగలుగు నాతడు మానవులకు వంద్యుడగు సముచితబుద్ధిన్.

గీ॥ దేహిధారణులకు కామధేనువైన శివపురాణంబు వచియించు శిష్టజనుల

నీచబుద్ధింబల్కఁగాఁజూచెనేని, వాఁడుదుర్గతిఁజెందునవశ్యముగను.

మ. వరభూతేశపురాణయుక్తమగుచుం వ్యాఘ్రీసనాసీనుఁడై
తరుణుండైనమహీసురుండుబహువృద్ధబ్రాహ్మణుల్వచ్చిసం
బురసంహారకథాప్రసంగమొగిసంపూర్ణంబుగాఁబఠించినం
గురుభక్తింబ్రణమిల్లకాదగరుసాంగోపాంగమానంతతన్.

క. గుర్జనసాంద్రశ్వాపద,వర్జనగుగునెడలవిప్రవరసభలవృషో
పార్జనసుక్షేత్రంబుల, నర్జనవర్ణనికథాళినారయువలయున్.

గీ, శ్రద్ధవెలయుంగశివకథాశ్రవణమాచ,రించినఫలంబుగనుగనమంచితము
శ్రద్ధలేకున్ననరిరోనిష్ఫలతజెందు,సత్యమిదిమానులారభూజనులకెవుడు.

క. అంబరకేశునికథహృ,ద్యంబుగపఠియించునట్టిధన్యులనుహేమాం
బరమణిభూషణధనే, తాంబూలములొసగవలయుధార్మికమతులై.

క, శివదేవసత్పురాణ,శ్రవణావసరంబులందుజయ్యనజనిన
న్నవభోగమధ్యవేళల, నవిరళసంపద్వినాశమగువారలకున్.

సీ. ఉష్ణీషధారియైయెవ్వఁగిపురాణమువిన్నజనుడుబలూకమైసంభవించు
దాంబూలవరచర్వణంబొనర్చుచువిన్నదినుచుండు దుర్గతిసునకమలము
నున్నతాసనముననుండియాకర్ణింపవాయునంశమై పుట్టువసుధయందు
వీరాసనస్థుడైవిన్నదుర్మార్గవుండర్జునపాదపంబై జనించు
శివ్వాళించివినినపాపపుమనుజుండు, కొండచిలువయగుచునుండుధరణి

తే. వ్యాసధుతవెలయవచియించిసఖులుండు,గాంచుగురుకళత్రగమనఫలము.

క, పౌరాణికునిందించిన, దూరాత్ముడుతారవాదిగురునరకములం
ధారుణిబాధలఁబొందుచు, ధారుణిపైశ్వానయోనిదగజనియించున్.

చ. ఘనపురజిత్కథాశ్రవణకాలమునందుదురుక్తులాడున
మ్మానుజుడుగర్దభంబగుక్రియుంబునదాగ్ర్యకలానదేహియై
జననమునొందుగమ్మఁజనుశంకరసంహితలాలకింపకీ
నునజనినట్టివాడువననూకరమైప్రభవి[illegible]ధారుణిన్.

మంచచామరం. పురాణపుణ్యసత్కథానుభూతికార్యమంతయున్
విరోధవృత్తిసాధనీకవిఘ్నమాచరించున
న్నరాధముల్యమాలయంబునన్వసించిక్రమ్మఱన్
గతాసులైజనించుచుండుగ్రామసూకరాకృతిన్.

సీ. చిత్తంబురంజిల్లశివకథల్వినువారి బాపించుధ్రువమైనబ్రహ్మపదము

శ్రవణంబొనర్చి సంతోషమందిన నరులై నగాంతురు వరమపదము
పౌరాణికునకు కంగంబళి వస్త్రకయ్యాలర్పించి ఘనులుండు శ్రీ త్రిదివమునను
ఖురభిజ్జన పుణ్యాణమునకునూత్ర తద్యుసంగుజనులకగలుగు విజ్ఞానసిద్ధి
బ్రహ్మహత్యాదిదుర్భరపాతకోప్ప, పాతకములాచరించిన పతితుడైన
సంతతపురాణసత్కథాశ్రవణములను జెందు నిర్మల మోక్షలక్ష్మీసుఖంబు,
వినుతవంశాళో వ్యాఖ్యానము.

వ. ఈయర్థంబునకు సకలపాపక్షయ కరంబును సర్వజనమనోహరంబును నతివిచిత్రంబును పురాతనంబునైన యొక్క యితిహాసంబుగలదు దానిం జెప్పెద నాకర్ణింపుడని సూతుండు చెప్పందొడంగె ద్రావిడదక్షిణదేశంబు నబాష్కళసంపికంబై నయొక్క గ్రామంబుగల దాస్థలంబునవసించు పాకృతజనులు మూఢులును ధర్మవర్జితులైయుండు మరచ్చటి బ్రాహ్మణులు దురాచారులును వేదశాస్త్రపరాఙ్ముఖులును లాంగలధరులును గౌటిల్యమార్గసంచారులును ధర్మజ్ఞానవైరాగ్యశూన్యులును నైయుండుదురు మఱియునవ్వరంగలుగు కామినీజనంబులు బాహరతులును నైన్యాణులును దుష్టబుద్ధులును నాచారవర్జితలునై యుండుదురు మఱియును.

క. ఆగ్రామమునందుచురా, త్మగ్రామణియన్నత దాడమాయావిమహార్ద గుప్తిధుకువిచారుఁడు జా, రాగ్రణివిదురుఁడ ననొకధరామరుఁ డుండున్.

గీ. ఆద్విజాధముఁడు నిజాంగనవర్జించి, నిరతము గు వేశ్యనిలయమునకు
మదనశరవిభిన్న హృదయుడై వానితో, సంతతంబుఁగ్రీడసలుపుచుండు.

చ. అతనివధూటి వంజుళి సముంచితరూపవిలాసవిభ్రమా
న్వితనవయౌవనాగమవివేకవివర్జితయై స్మరాంబకా
హతి బెగడొందియుండునుసహర్నిశము న్నొకమారజారసం
గతివిహరింపుచుండెబహుకాముకి లోకలనైకచాతురిన్.

గీ. ఇట్లు జారునితో డుత సింపుమీఱ, సంగమక్రీడనుండునా సమయమునను
వచ్చితద్భర్తయొకవాడవార్యవృత్తి, బల్లసాధరి హృదయంబుఝల్లుమనగ.

క. జారుడు కంపమునొందుచు, నారేయిపలాయమానుడై యేగినచో
నారసుణి నప్పుడు బలా, త్కారంబునఁ గొప్పుఁబట్టిధరఁబడ నీడ్చెన్.

గీ. ఇవ్విధమ్మునఁబడద్రోచియింతిబట్టి, జానుకూర్పరచరణహస్తప్రహార
ములనుమర్దింపుచుండ నమ్ముగ్ధితభీతి, యుడరనభర్తఁజూచియిట్లనుచుబలికె

క. ధరణీసుర వరనీలో, సురతసుఖం బెన్న డెఱుగ సుస్నిగ్ధవయః

పరిపూర్ణగాత్రినగుదును, జరియింతుయు ధేష్టగతులవారలతోడన్.

వ. అనిపలుకుచున్న నిజపత్ని వాక్యంబులాకర్ణించి సంతప్తహృదయుండై యాబ్రాహ్మణుడు భీతచిత్తుండును గంపితశరీరుండునయి పరస్త్రీగమనంబును మహాపాతకంబుగ ననిపలుకఁబడిన శాస్త్రంబు మనంబున దలంచియల్పసుఖంబునకయి దుర్గం ప్రవేశింపవలసె స్మర విహారంబును మహాపాపకారణంబునయిన మదీయశరీరంబు వ్యర్థంబు ప్రాణావసాన కాలంబున భయంకరులయిన కాలకింకరులంగాంచి యేవిధంబున ధైర్యంబవలంబించియుండుదు నేరీతి సంతప్తతామ్రకటాహాది ఘోరనరకంబుల బాధలనుభవింతు గ్రమ్మఱ ననేకకోటిజన్మంబుల గ్రిమికీటకాది యోనులంబుట్టి నిరంతరదుఃఖపీడితుండనయి యేట్లుండనేర్తు నాయునంబు వేశ్యాజనసంగసంబపేక్షించియుండుగాని నిజభార్యాగమనంబభిలషింపకున్నదు దీనిచే నేమి సేయుదు భృగుపాతన శూలాధిరోహణాది బాధలకన్న కోటిగుణితంబయిన సంతాపంబు సమకూఱెహా దైనమా పంచ సరసాయకాగాతంబుల నిరీక్షించిన సమయంబులెట్లు గడపుదునని వగచుచున్న భర్తృవచనంబు లాకర్ణించి నిర్భయంబయిన చిత్తంబున నిజవల్లభునకు నాబాలామణి యిట్లనియె,

శా. వారస్త్రీరతినీవు రేయిపవలుస్వాతింపగా జూచి నే
ధీరుండైన మహీసురేంద్రు నసురక్తింగూడి భోగించితిం
చారుణ్యస్థితినుండు కాంతలకు రత్యాసక్తి లేకుండునే
మేరగ్లానిటు కోపము లెన్నరసామీటగ విప్రజన్మాగ్రణీ.

క. అనిపలికిన యాకామినిఁ, గనుఁగొని బ్రాహ్మణుడు పలికెఁ గారుణ్యమున
న్వనితాతలమగు వాక్యము, వినుపించెద వినుము నీవు వీనులు దనియన్,

మ. తరుణీ నీవిట్టిఁదావకీనవిటలబ్ధంబై నవిత్తంబు నీ
సరవాహుండఁగఁదెచ్చియిచ్చినను వేశ్యాస్త్రీలకే నిచ్చిత
త్సురతక్రీడ సంచరించెదను సంతోషంబుగా గామత
త్పరజారావళిం గూడియుండుము మహోత్సాహాంకుపొందన్ దగన్,

గీ. అనుచునోడఁబాటుజెంది నెయ్యంబుమీఱ, సోమచారులిద్దరు హర్షమొదవ, నొగియు దేశ్యావిహారులై యుండునంతఁ, గాగకెంజెందెబలిగో
తకాలమునకు!

క. ఆకామినియును గామో, ద్రేకంబున గొన్ననాళ్ళు దిగు దుష్కర్తన్
గోకర్ణక్షేత్రమునకుం, బాకటము తిజనిరెను నౌత్క పర్వమునందున్.

వ. అట్టులనిన యీపంజులయు నన్ముహాస్థలంబునఁ బుణ్యతీర్థంబుల యందుఁ గృతస్నాతయై విభూతిలిప్తఫాలభాగయు రుద్రాక్షమాలికాధారిణియునయి యొక్కశివాలయంబునకుం జని ప్రదక్షిణనమస్కారంబులాచరించి యచ్చట పౌరాణికుండయిన యొక్కవిప్రుండు పురాణపఠనంబొనరింపుచున్నం గాంచి తానును దత్సభాసదులతోడు గలసితత్కథా శ్రవణం బొనరింపుచున్నంత ప్రసంగవశంబున బరపురుష సంగమంబు గావించిన పుంశ్చలీ జనంబుల మదనమందిరంబులందు నరకంబున యమకింకరులుసంతప్తలోహపరిఘంబులు ప్రవేశింపజేయుదురనివచియించిన బ్రాహ్మణునివాక్యంబులాకర్ణించి యాయింతి మహాభీతచిత్తయై కొంతవడవునకు నావిప్రునకుఁ బ్రణమిల్లి రహస్యంబుగా నిట్లనియె.

మ. గతదోషంబగునశ్వమేధతతిగంగాస్నానకోటిఁ బహుస్నాతిగావించిననైననిష్కృతులుచెందఁగారానిపాపంబులే
నతికామాతురవృత్తిఁ జేసితిమహాహంకారతంద్రోవ్విరో
గతినెవ్వారలనాశ్రయింతునితదుష్కర్మంబులన్మాన్పఁగన్,

క. గురుడవు తల్లివి దండ్రివి, నరయఁగ నన్నుద్ధరింపనర్హుండవు భూ
సురవర మన్నరకార్ణవ, తరణోపాయంబు దెలుపు దయ సంధిల్లన్.

క. అనిమది నిర్వేదింపుచుఁ, దనపదములపై బడియున్న తరుణింగని యా
ఘనవిప్రుండు కారుణ్యం, బునఁ గరములలేవనెత్తి యిందుగఁ బలికెన్.

మ. తరుణీ నీవిఁక భీతిఁ జెందకుము హేలాద్యద్దైవయోగంబునం
బరమజ్ఞానముదోఁచెనిప్పుడు భవత్పాపౌఘవారాశిసం
తరణోపాయమెఱుంగఁ బల్కెదనుజింతంబాసి వైరాగ్యత
త్పరవై ధర్మపురాణముల్వినుము కైవల్యాప్తినిక్కయ్యెడిన్.

క. పాపచయంబులు పశ్చా, త్తాపంబున శుద్ధిఁబొందుఁ దద్దయునుచిత
వ్యాపకమార్యులసేవయు, మాపతిభజనంబు ముక్తిమార్గములరయన్.

క. అక్షీణ్నస్నాగంబకథా, శ్రవణంబొనరింపుమార్యసాంగత్యమున
స్సిశ జ్ఞానవిభజియింపుము, ప్రవినులకై వల్యమోరవు పాపములణఁగున్.
శంకరధ్యాననామసంస్మరణములును దత్కథాకర్ణనములు సంతతమొ
నర్ప, స[illegible]యునఘముడిల్లియజామీళుండు, నామము వచించి కాదెధన్యాత్ముడయ్యె.

మ. వనితా నీవు పురాణముల్వినుమనోవాక్కాయకర్మంబులం

దునుగావించినపాపములన్నియుఁజెందున్సత్క్రియాసిద్ధిపు
ణ్యనదీస్నానఫలంబులబ్బు శివలోకావాప్తి కూతెరుక్
ఘనవిజ్ఞానవిశిష్టమార్గమొదవుంగల్గుంజతుర్వర్గముల్

వ. అనిమహాలోపదేశంబొనరించిన యమ్మహానుభావోత్తము శ్రీపాదంబులకు సద్భక్తిపూర్వకంబుగా వందనంబులు గావించి తదీయాజ్ఞాప్రకారంబున నప్పుణ్యక్షేత్రంబునందు నిత్యంబును దీర్థంబులం గ్రుంకుచు బరమేశ్వరధ్యానంబొనరించుచు బురాణకథాశ్రవణంబు సేయుచు నిర్ధూతకల్మషయై యా విప్రభామిని కొన్ని దినంబులకు బంచత్వంబునొంది దివ్యశరీరను బాల్చి విమానారూఢయై సిద్ధగంధర్వులు సేవింప బరమేశ్వరలోకంబునకుం జని యచ్చట భవానీశంకరులకు సాష్టాంగదండప్రణామంబులాచరించి గౌరీసమ్ముఖంబున సుఖంబుననుండి యొక్కసమయంబున నయ్యంబికా భవానికిం బ్రణమిల్లి యిట్లనియె.

గీ. తల్లి మామకభర్త భూతలమునందు, సకలదుష్కర్మములు చేసి చనియెనట్టి
వాడెబుండిప్పుడేచటనున్నాడొ తెలియ, నానతిమ్మని వేడి నగజ పలికె.

మ. హరిణీలోచన నీవిభుండిపుడు వింధ్యారణ్యభూమిన్భయం
కరపైశాచికరూపుడై పథికులంగాటించుచున్నాడు ము
న్నరకావాసము జేకింకరవిలాసక్రూరశూలాహతిం
బరితాపంబున జెందియుండెనని చెప్పెన్ దుఃఖితస్వాంతయై.

సీ. కారుణ్యముదయింపగాంతాశిరోమణి గిరితనూజకు నమస్కృతి యొనర్చి
శాంకరీ దేని యస్మద్విభుండట్లుంజ సేసిట్టులుండుట నీతియగునె
యేయుపాయంబున నీదుస్వభావుండు పైశాచరూపంబు బరిహరించు
నావిధంబెఱింగింపుమనపుడు గమ్ముల నగరాజతనయ యిట్లనుచు బలికె
జెలున నీమగండు శివకథాశ్రవణంబు, జేసెనేని బిదప జెందు ముక్తి
యనిన నవ్వధూటి యది యెట్లు సమకూఱు, దేవి నివయానతీయవలయు.

మ. అనుచున్వేడిన సత్కృపాకలితయై యా దేవి యందుం బురూ
డను గంధర్వుని జీరి నీవిప్పుడు వింధ్యారణ్యమునం జేరియా
వనమందొక్కపిశాచరూపుడగుచున్వర్తించు [illegible]దుత
ద్ఘనపాపంబులడంగ శంకరకథా[illegible]నంబు గావింపుమా.

గీ. అటులనాచరించి యతనిముక్తుని జేసి యిటకు దోడి తెమ్ము మహా[illegible] వేల[illegible]
ననుచునాజ్ఞయొసగ నాతుంబురుండును, జని యెనపుడు వింధ్యశైలమునకు

౦ః నారదసఖుడగు తుంబురుడారణ్యస్థలిజరించునట్టిదురాత్ము

ఘోరపిశాచశరీరున, ఘోరితనాదంబుగలుగువానిం గాంచెన్.

గీ. విపులరక్తనేత్రుని కోటాట్టహాసుని, బాశబద్ధుచేసిపట్టి తెచ్చి
యొక్కచోటనునిచి ముక్కంటికథలువీ, ణారమున గానమాచరించె.

శా. ఆపైశాచికదేహుడీశుకథ లట్లాలించి నిర్ధూతదు
ష్పాపవ్యూహకుడయి పిశాచతను విసర్జించి దివ్యస్ఫుర
ద్రూపంబుధరియించి ముక్తుడగుచున్ రుద్రాక్షమాలాధరుం
డయి పంచాక్షరమంత్రపూతహృదయుండయి చెంతదగ్గె వల్లభున్.

క. అపతితుడు మును, పశ్చాత్తాపంబు వహించె గానదత్సుకృతమునం
దీపితముగు శివలోకము, ప్రాపించె విరక్తకర్మబంధుడగుచున్.

క. పతియాజ్ఞ శిరమునందిడి, హితముగ పిటలబ్ధవిత్తమిచ్చినకతనన్
సతిగాంచెనుసగతిదా, నతిశయదుష్కర్మరహితయై మోదమునన్.

వ. ఇవ్విధంబునం దుంబురుండు జగజ్జననీ శాసనంబున నాబ్రాహ్మణునిపై శాచత్వంబు నివారించి దివ్యవిమానారూఢునిం జేసి శోద్ధ్వకునివచ్చి పరమేశ్వరసన్నిధానంబుననునిచిన నాబ్రాహ్మణుండును నిజభార్యాసమేతంబుగా బ్రహ్మల్లిననుమామహేశ్వరులు సంతసించి బహుకాలంబు ముద్యుక్తులనై యథేచ్ఛావిహారులనై యుండురని వరంబొసంగిన బ్రమోదంబుననుండిరని చెప్పనూతుండిట్లనియె.

సీ. మునులార వినుండు ముముక్షుజనాహారంబు భద్రప్రదంబు నభంగురంబు
నాయుష్కరంబు నిత్యారోగ్యకరము నుధన్యంబు సర్వపాతకహరంబు
కామ్యార్థధర్మమోక్షప్రదాయకము నుస్వామాజ్యఫలదంబు సౌఖ్యకరము
నిందాదిసేవితంబీశ్వరాభిమతంబు విజ్ఞానహేతువై వెలయునట్టి
యీపురాణరాజమెవ్వరు చదివిన, వినిన వ్రాసిననసవిస్తరముగ
...వుకోనతగు పుత్రపవుత్రాభివృద్ధియు, సకలవాంఛితములు శాశ్వతముగ,
... తపరోపకారనుగుణాద్యజ్యోతిరామన్నల
... ఘతివద్యానసదా శ్రీమంతులం బాపుర
... ధిష్ఠితపార్థివే... సనున్న దృక్తినర్పించిన
... ముద్రారాణనిలనా చంద్రార్కమై వర్ధిల్లగన్.

... కైలాసాచలవాస భక్తజనరక్షాదీక్ష ఫాలాక్ష చం
ద్రాలంకార నిజోత్తమాంగ మునిహృద్రాజీవరోలంబ కా
లేభోహ విభూషితాంగ విబుధాళి స్తుత్యపాదాంబుజా

శూలప్రోజ్జ్వలదోర్దండగజరక్షోవిభుసంహారకా.

క. కరుణాకర పళభీకర, పురసంహారభక్తవరదపోషితభువనా,
సురకుత్కీలశరాసన, పరమేశ్వరమృత్యుహరణపరమాత్మశివా.

ఉత్సాహ. శ్రీపురాణపూరుషాభ్రసింధుజూటభానుజా
టోపశోధనక్రియాపటుప్రభావశక్తిసం
దీపితాబ్జజాండభాండదేవదేవభాసురాం
శ్రీపురస్థలీనివాసపార్థివేశశంకరా.

పంచచామరం. పినాకినీతటప్రచారభిల్లవేషభాసురా
పినాకహస్తకృత్తివాలభీమబాహుశంకరా
ఘనాఘనాభనీలకంఠకాసుదర్పసంహరా
సనందనాదిమౌనిసేవ్యశైలజామనోహరా.

గద్య-ఇది శ్రీమద్రామభద్రకరుణాకటాక్షవీక్షణసమాగతగీర్వా
ణాంధ్రభాషాకవిత్వకళాధురంధరసూరిజనవిధేయబడగలనాటికన్న
డవంశపయఃపారావారరాకాసుధాకర ఆశ్వలాయనసూత్రభార
ద్వాజసగోత్ర శ్రీధరమల్లెలయ్యనార్యతనయసూరిజనవిధేయ వేంకట
రామనామధేయప్రణీతంబైన బ్రహ్మోత్తరఖండంబను మహాపుర
ణంబునందు విభూతిమహాత్మ్యంబును వామదేవబ్రహ్మరాక్షససంవాదము
ను శ్రద్ధాలక్షణంబును శబరోపాఖ్యానంబును ఉమామహేశ్వర వ్రత
మహాత్మ్యంబును శారదాచరిత్రంబును రుద్రాక్షప్రభావంబును కేశవు
కుట్టకథనంబును వేశ్యావైశ్యసంవాదంబును [illegible] యప్రకరణ
మును శమనుండు బ్రహ్మసభ [illegible] జనుటయు [illegible] సభకు నారదుండరి
డరుదెంచుటయు వీరభద్రయువవివాదంబు [illegible]
త్మ్యంబును వీదురవంజులోపాఖ్యానంబును [illegible]

పంచమాశ్వాస [illegible]

సరిపూర్ణము.

సీ. శకవర్షగణనంబు శైలరామమునీందు పరిమితంబై ధాత్రి బరగుచుండు
యువనామసంవత్సరోపేత కార్తీకమాస రాజిత పౌర్ణమాసియందు
ధన్యులు విష్ణువర్ధన సగోత్రులు జ్యోతిసుబ్బన్న పుత్రులు సుగుణపనులు
రామన్న లక్ష్మీనారాయణ చెంగల్వరాయుడు ననుమువ్వురమలయశులు
చితమునుబ త్తివేలయు బ్రహ్మోత్తరాఖ్య, ఖండమాంధ్ర ప్రబంధంబుగా
ఘటించి, యెలమినంబాపురము పార్థివేశ్వరునకు, భాసురముగ సమ
ర్పణ జేసిరపుడు.

శ్రీభవానీశంకరార్పణమస్తు.

శా, శ్రీనారాయణుడా త్తరక్షకుడు రాజీవాయతాక్షుండు వి
జ్ఞానానంధమయుస్వరూపుడగు కృష్ణస్వామి రక్షించున
శ్రీగా వజ్ఝులసుబ్బనార్యసుతులన్ శ్రీజ్యోతి రామన్న
లక్ష్మీనారాయణులన్ వశాన్యమణియౌ చెంగల్వరాయాగ్రణిన్.

సంపూర్ణము.

—•—

శ్రీరాములు.

పంచరత్నములు.

నాహం దేహో నేంద్రియాన్యంతరంగో నాహంకారః ప్రాణవర్గో న బుద్ధి
దారాపుత్రక్షేత్రవిత్తాదిదూరస్సాక్షీ నిత్యః ప్రత్యగాత్మా శివోహం.
రజ్జ్వజ్ఞానాద్భాతి రజ్జుర్యథాహిః స్వాత్మజ్ఞానాదాత్మనో జీవభావః
ఆప్తోక్త్యాహిభ్రాన్తి [illegible] రజ్జుర్జీవో నాహం దేశికోక్త్యా శివోహం.
[illegible]సంవిశేమ[illegible] [illegible]త్యం జ్ఞానానందరూపో విమోహాత్
ని[illegible] [illegible]సత్యం శుద్ధః పూర్ణో దేశికోక్త్యా శివోహం.
[illegible] [illegible]హోహం స్యాకాః సాక్షిత్వాన్సర్వధర్మాః
[illegible] [illegible]నాహంకారస్సైవ వశ్యాత్మనో మే శివోహం.
[illegible] [illegible]విశ్వ సత్యం చాహ్యం వస్తుమాయోపక్లుప్తం
[illegible] [illegible]ల్యం మయ్యద్వైతే భాతి తస్మాచ్ఛివోహం

సర్వం శ్రీశివార్పణమస్తు.

—•—